తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 293 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 4 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## బీఆర్ఎస్ పార్టీకి తాటికొండ రాజయ్య రాజీనామా

లోక్‌సభ స్థానానికి పోటీపై పార్టీ స్పందించకపోవడమే కారణమని స్పష్టం

కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం



.. వివరాలు 2లో

## కవిత దుర్వినియోగంపై మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వాఖ్యలపై మంత్రి సురేఖ ఆగ్రహం వ్యక్తం



2 లో..

## ప్రియాంక గాంధీని అడ్డుకుంటామన్న కవితపై ధ్వజమెత్తిన మంత్రి సీతక్క

ఇంద్రవెల్లి సభ చూసి ఓర్వలేక అక్కను వెళ్ల గక్కుతున్నారని విమర్శలు

ఇంద్రవెల్లి సభ పార్టీ నిధులతో నిర్వహించాం స్పష్టం చేసిన మంత్రి సీతక్క



2 లో..

## గో రూరల్ ఇండియా సంస్థ నిర్వాహకుడు అరెస్ట్ కావాడాన్ని స్వాగతించిన టీఎస్ఆర్టీసీ

బకాయిలను ఎగవేసే సంస్థలపై తీసుకుంటామని హెచ్చరించిన టీఎస్ఆర్టీసీ

హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ కు బదిలీ అయిన ఈ కేసు



2 లో..

## ఆలస్యంతో అణిచివేతకు గురవుతున్న "ఆర్టీఐ" చట్టం

### కమిషన్ వైపు కన్నెత్తైనా చూడని కొత్త ప్రభుత్వం

- కమిషనర్ల నియామకాలకు వీడని గ్రహణం
- సంవత్సర కాలం నుండి లేని అప్పీళ్ల.. పిర్యాదుల పరిశీలన
- కమిషనర్లు లేక కదలని పైళ్ళు
- చట్టం అమలులో పీఐఓలు నిర్లక్ష్యం
- దరఖాస్తుల పరిశీలన లేక
- ఆందోళనలో దరఖాస్తుదారులు




2 లో..



## హైదరాబాద్‌లో బ్లడ్, ప్లాస్మా సీరం అక్రమంగా అమ్మకాలు

మనుషుల ప్రాణాలతో చెలగాటమడుతోన్న మెడికల్ మాఫియా

సొమ్ము చేసుకుంటున్న ముఠాను పట్టుకున్న డ్రగ్ కంట్రోల్ అధికారులు

సంఘటన స్థలం నుంచి భారీగా ప్లాస్మా యూనిట్స్‌ను స్వాధీనం



హైదరాబాద్, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో మెడికల్ మాఫియా రెచ్చిపోతుంది. అక్రమంగా బ్లడ్, ప్లాస్మా సీరం అమ్ముతూ మనుషులు ప్రాణాలతో చెలగాటమడుతోంది. తాజాగా మనుషుల రక్తం, ప్లాస్మా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న ముఠాను డ్రగ్ కంట్రోల్ అధికారులు పట్టుకున్నారు. నగరంలోని పలు బ్లడ్ బ్యాంకులపై డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడులు చేపట్టారు. సికిర ఆస్పత్రి బ్లడ్

మిగతా 2 లో



## సీఎం రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్సీ కవిత ఫైర్

- ఇంద్రవెల్లి సభలో తనపై అనేక ఆరోపణలు చేశారని మండిపాటు
- రేవంత్ రెడ్డి యూ టర్న్ ముఖ్యమంత్రి అంటూ కవిత వాఖ్యలు
- అధికారికంగా హెలికాప్టర్ వాడుకొని పార్టీ సభ పెట్టారని ఆరోపణలు

వివరాలు 2 లో..

# ఆలస్యంతో అణిచివేతకు గురవుతున్న "ఆర్టిఐ" చట్టం

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌లో గత ప్రభుత్వం హయాంలో ఫిబ్రవరి 24, 2023న రాష్ట్ర సమాచార కమిషనర్లు పదవీ కాలం ముగిసింది. ఈ 2024 సం. ఫిబ్రవరి 24వ తేదీ వస్తే రాష్ట్ర సమాచార కమిషన్ లో కమిషనర్లు లేక ఏడాది గడిచినట్లే.. ఇది ఇలా ఉంటే సమాచార హక్కు చట్టాన్ని అమలు పరచడంలో ముఖ్య పాత్ర వహించాల్సిన వారు లేకపోవడంతో ప్రతీ రోజు వస్తున్న రెండవ అప్పీళ్ళతో పాటు కొత్త సమాచార దరఖాస్తులు, పిర్యాదులతో రోజు రోజుకు పెండింగ్ దరఖాస్తుల సంఖ్య అధికంగా పెరుగుతున్నదిగా అర్థం అవుతున్నది. కమిషనర్లను నియమించకుండా గత ప్రభుత్వం కారణాలు చెప్తూ జాప్యం చేయడం జరిగింది. ఓ సందర్భంలోనైతే ఈ చట్టాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కూడా ప్రయత్నం చేయగా తెలంగాణ హైకోర్ట్ మొట్టుకాయ వేసింది. సమాచార కమిషనర్ల నియామకాల జాప్యానికి కారణాలను, నియామకాలపై వివరణను హైకోర్ట్ గత ప్రభుత్వాన్ని కోరగా మరికొంత గడువు కోరుతూ మరింత జాప్యానికి తెరతీసింది గత ప్రభుత్వం. తెలంగాణ హైకోర్టు కల్పించుకోవడంతో గత ప్రభుత్వం ఎట్టకేలకు కమిషనర్ల నియామకాలకు అర్హుల నుండి దరఖాస్తులు ఆహ్వానించి నియామకాల ప్రక్రియ ప్రారంభించినట్లు వెల్లడించింది. గత సంవత్సరం డిసెంబర్ 2023 లో నిర్వహించబడిన సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఈ నియామకాల ప్రక్రియ పూర్తిగా కొనసాగాలేకపోయింది. సాధారణ ఎన్నికల అనంతరం ఎన్నికల్లో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది కాంగ్రెస్. నూతన ప్రభుత్వం ఏర్పాటై కూడా 60 రోజులకు కావస్తున్నది కానీ కొత్త ప్రభుత్వం కూడా సమాచార కమిషన్ వైపు గాని, సమాచార కమిషన్ కమిషనర్ల నియామకాల ప్రక్రియ కొనసాగింపు పై గాని కన్నెత్తైనా చూసింది లేదు. చట్ట సభల్లో ఆమోదం పొంది చట్టంగా.. ప్రతీ పౌరుడి హక్కుగా చెప్పుకుంటున్న సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడంలో.. పర్యవేక్షించుటలో.. పరిరక్షించుటలో.. ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే సంకేతాలే కానస్తున్నాయి. కమిషన్లో కమిషనర్లు లేక అప్పీళ్ల, పిర్యాదుల హియరింగ్స్ లేక దరఖాస్తుదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంలో వారిపై



| Chief Information Commissioners | | |
|---|---|---|
| | Name | Dr. Raja Sadaram Soma |
| | Term of Office | 25-09-2017 To 24-08-2020 |
| | E-mail ID | |
| | Mobile | |
| | Name | Sri Buddha Murali |
| | Term of Office | 25-08-2020 To 24-09-2022 |
| | E-mail ID | |
| | Mobile | |
| Information Commissioners | | |
| | Name | Sri Buddha Murali |
| | Term of Office | 25-09-2017 To 24-09-2022 |
| | E-mail ID | |
| | Mobile | |
| | Name | Sri Katta Shekar Reddy |
| | Term of Office | 25-02-2020 To 24-02-2023 |
| | E-mail ID | |
| | Mobile | |
| | Name | Dr Guguloth Shankar Naik |
| | Term of Office | 25-02-2020 To 24-02-2023 |
| | E-mail ID | |
| | Mobile | |
| | Name | Sri Syed Khaleelullah |
| | Term of Office | 25-02-2020 To 24-02-2023 |
| | E-mail ID | |
| | Mobile | |
| | Name | Sri Myda Narayan Reddy |
| | Term of Office | 25-02-2020 To 24-02-2023 |
| | E-mail ID | |
| | Mobile | |
| | Name | Dr. Mohd. Ameer |
| | Term of Office | 25-02-2020 To 24-02-2023 |
| | E-mail ID | |
| | Mobile | |

దాడులు జరిగే అవకాశం కూడా లేకపోలేదు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దరఖాస్తుదారులు. అంతే కాక ప్రభుత్వ కార్యాలయాలలో దరఖాస్తులకు సమాచారం అందించడంలో నిర్లక్ష్యమే కనిపిస్తునదిగా ఆక్టివిస్ట్ లు వాపోతున్నారు. కాగా ప్రధాన సమాచార కమిషనర్ గా సదరం సోమ ఐదేళ్లు పనిచేసిన తర్వాత సెప్టెంబర్ 2022లో పదవీ విరమణ చేశారు. మరో ఐదుగురు సమాచార కమిషనర్ల కట్టా శేఖర్ రెడ్డి, గుగులోత్ శంకర్ నాయక్, సయ్యద్ ఖలీలుల్లా, మైదా నారాయణ రెడ్డి మరియు మొహమ్మద్. అమెర్ ల మూడేళ్ల పదవీకాలం ఫిబ్రవరి 24, 2023న ముగిసింది. దాదాపుగా 1సంవత్సరం నుండి సమాచార కమిషనర్లు లేక కేసులు ముందుకు సాగడంలేదు. రాష్ట్రంలోని పలు ప్రజా సంఘాలు, యాక్టువిస్ట్ లు, ప్రతిపక్ష పార్టీలు కమిషనర్ల నియామక ప్రక్రియపై, రాష్ట్ర ప్రభుత్వం తీరుపై ఉవ్వెత్తున మండిపడుతున్నారు. కమిషనర్లు లేక రాష్ట్రంలోని అన్ని కార్యాలయాలలో.. సమాచార హక్కు చట్టం పకడ్బందిగా అమలుకు నోచుకోకుండా పోతుందని.. %ా×నా%లు నిర్లక్ష్యం వహిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ నియామక ప్రక్రియ ఆలస్యం చేయడానికి రాజకీయ కుట్ర కూడా ఉండబోవచ్చునని కూడా అనుమానాలు తలెట్టుతున్నాయి. ఈ అనుమానాలే నిజమైతే.. ప్రభుత్వాలే చట్టానికి పాడే కడుతున్నట్లే. సామాన్యుడి వజ్రాయుధంలాంటి ఈ చట్టాన్ని అమలు పరుచుటలో కీలక పాత్ర పోషించాల్సిన కమిషనర్లను నియమించడంలో గల ఆలస్యం.. చట్టం పై గత మరియు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలకు గల గౌరవం, నిబద్దత ఏంటో అనేది తెలుస్తున్నదని. కమిషనర్ల నియామకంలో ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వల్ల చట్టాన్ని బలహీనపరచడానికి మరియు సమాచారాన్ని అణిచివేసేందుకు దారితీస్తున్నదిగా ఆక్టివిస్టులు అంటున్నారు. పౌరుల అత్యున్నత హక్కుగా భావించు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకునుటలో శ్రద్ధ చూపని ప్రభుత్వాలు ప్రజల అభివృద్ధికీ పాటుపడుతాయనడం నమ్మలేని హామీలేనని ప్రశ్నిస్తున్నారు. కమిషనర్ల పదవీ కాలం ముగిసిన అనంతరం ఈ సంవత్సర కాలం పాటు కమిషనర్లు లేక.. కమిషన్ పనిచేయకపోవడంతో దాదాపుగా 10వేలకు పైగా కేసులు కమీషన్‌లో పేరుకుపోయాయి. సమాచార కమిషనర్లు లేకపోవడంతో ప్రతిరోజూ కార్యాలయానికి వచ్చే ఫైళ్లను అక్కడి సిబ్బంది స్వీకరిస్తూ ఉండడంతో.. విచారణలు లేవు కాబట్టి, కేసులేవీ పరిష్కరించబడకపోవడంతో పాత ఫైళ్లను మూసివేసి రికార్డ్ రూమ్‌కు పంపబడుతున్నాయి. రెండవ అప్పీళ్లతో పాటు ప్రతిరోజూ కొత్త దరఖాస్తులు వస్తుండడంతో ఇవన్నీ అధిక సంఖ్యలో పరిష్కరించబడక పెండింగ్ లోనే ఉంటున్నాయి. అటు కమిషన్ సిబ్బంది.. ఇటు ఆక్టివిస్ట్ లు కమిషనర్ల నియామకానికి వేచిచూడడమే తప్ప కమిషన్లో చేసేది ఏమి లేకుండాపోతుంది. దరఖాస్తుదారులు వేయి కళ్ళతో వారి దరఖాస్తుల పరిష్కారానికి ఎదురుచూస్తున్నారు. ఈ సందర్బంగా చట్టాన్ని సంరక్షించడంలో కీలక పాత్ర పోషించు కమిషనర్లను నియమించు ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవలను ఆక్టివిస్ట్ లు, ప్రజా సంఘాలు, పౌరులు ప్రభుత్వాన్ని కోరుచున్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి తాటికొండ రాజయ్య రాజీనామా

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి టి రాజయ్య శనివారం పార్టీకి రాజీనామా సమర్పించారు. వరంగల్ లోక్‌సభ స్థానానికి పోటీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న రాజయ్య, పార్టీ అధిష్టానం నుండి స్పందన లేకపోవడం పార్టీకి రాజీనామా చేయాలనే నిర్ణయానికి కారణమని పేర్కొన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో బీఆర్ఎస్ అధినేత వైదొలగడం ఆ పార్టీకి చుక్కెదురైంది. ఈ పరిణామం పార్టీ ఎన్నికల సన్నద్ధతపైనా, మున్ముందు జరగబోయే ఎంపీ స్థానాల అభ్యర్థుల ఎంపికపైనా చెప్పుకోదగ్గ ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పార్టీ నిర్ణయాలపై అసంతృప్తితో స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే వైదొలిగారు. పార్టీ తనను పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నందున ఆయన అసంతృప్తితో ఉన్నారు. అయితే ఈ మేరకు శనివారం రాజీనామా పత్రాన్ని పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాజీనామా లేఖను పంపించారు. బీఆర్ఎస్ పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి చేస్తున్న రాజీనామాను ఆమోదించాలని కోరారు. త్వరలో ఆయన కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ లో చేరే అవకాశం ఉందని, ఇప్పటికే ఐదుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని కలవడం రాష్ట్ర రాజకీయాల్లో వేడిని పెంచింది. నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించడానికే సీఎంను కలిశామని వీరు చెపుతున్నప్పటికీ.. వీరి కలయిక పలు అనుమానాలకు తావిస్తోంది.

**కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం**

ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఇప్పటికే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చర్చలు జరిపిన ఆయన తీవ్రంగా ఆలోచించి అనుచరులు, అభిమానుల అభిప్రాయం తీసుకొని నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు విస్తృతమయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ నెల 10వ తేదీన హస్తం తీర్థం తీసుకోవడానికి ముహూర్తం సైతం ఖరారు చేసుకున్నారు. కాగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ టికెట్ కోసం రాజయ్య తీవ్రంగా ట్రై చేశారు. చివరి వరకు ఎదురుచూసి నిరాశ చెందారు. ఆయన ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గ టికెట్‌ను కడియం శ్రీహరికి అప్పగించారు. దీంతో అప్పటినుంచి అసంతృప్తితో రగిలిపోతున్న ఆయనకు పార్టీ పెద్దలు సర్దిచెబుతూ వస్తున్నారు. దీంతో ఇంతకాలం మౌనంగా ఉన్న ఆయన పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ సిద్ధంగా ఉన్నాననే సంకేతాలు అధిష్టానానికి పంపారు. అయితే, పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఆయనకు టికెట్ కేటాయించేందకు అధిష్టానం సుముఖంగా లేకపోవడంలో ఇక గుడ్ బై చెప్పడమే సరైన నిర్ణయం అని భావించి పార్టీ మార్పునకు సిద్ధమయ్యారు. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన చేయనున్నారు.

## తెలంగాణ కుంభమేళా మేడారం జాతర పనులను పరిశీలించిన మంత్రి సీతక్క

### జాతర పనులను వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు





ములుగు, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కుంభమేళాగా పేరు పేరొందిన మేడారం సమక్క - సారలమ్మ అతి పెద్ద జానధారణ పొందిన జాతర ఈనెల ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభంకానుంది. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నారు. ఈ సందర్బంగా శనివారం మంత్రి సీతక్క మేడారం మహాజాతర ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడ జరిగే పనులను మంత్రి పరిశీలించారు. ఆపై కొండాయి గ్రామంలోని గోవిందరాజులు, నాగులమ్మ , సారలమ్మలను మంత్రి సీతక్క దర్శించుకున్నారు. దొడ్ల వద్ద జంపన్నవాగుపై కూలిపోయిన బ్రిడ్జిని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. గత సంవత్సరం వరదలకు గోవిందరాజులు, సారలమ్మ, నాగులమ్మ ఆలయ ప్రాంతాలు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జాతర ప్రాంగణం, వివిధ మరమ్మత్తులకు బడ్జెట్ రిలీజ్ చేశామన్నారు. జాతర పనుల బిల్లులు ఇవ్వడంలో గత ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందన్నారు. పాత బిల్లులు రాలేదని కాంట్రాక్టర్లు ప్రస్తుత జాతర పనులను ఆపితే ఊరుకునేది లేదన్నారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఫారెస్ట్ అనుమతులు లేకపోవడంతో కొన్ని రోడ్ల నిర్మాణాలు ఆలస్యం అవుతున్నాయన్నారు. మరో నాలుగు రోజుల్లో అన్ని రోడ్ల నిర్మాణాలు పూర్తవుతాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): ఇంద్రవెల్లి రేవంత్ సభనిద్దేశించి మరియు సభలో చేసిన రేవంత్ వాఖ్యలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు నిజామాబాద్ నుంచి నేను పోటీ చేయాలా.. లేదా.. అన్నది బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ కల్వకుంట్ల కవిత తెలిపారు. అనంతరం తెలంగాణ సీఎం రేవంత్ గురించి మాట్లాడుతూ ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి యూ టర్న్ ముఖ్యమంత్రి అంటూ మండిపడ్డారు. రేవంత్ సర్కార్ పబ్లిసిటీ ఎక్కువ అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నా మీద, జాగృతి పైన ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇంద్రవెల్లి సభలో సీఎం రేవంత్ రెడ్డి అనేక ఆరోపణలు నాపై చేశారని మండిపడ్డారు. పార్టీ సభకు ప్రభుత్వ నిధులు ఎందుకు వాడుతున్నారని ప్రశ్నించారు. అధికారికంగా హెలికాప్టర్ వేసుకొని వెళ్లి పార్టీ సభ పెట్టారని ఆరోపించారు. వేదిక, కుర్చీలు, లైట్లు పెట్టినందుకు ప్రభుత్వానికి లెక్కలు చెప్పారా.. అన్నారు. మలి దశ ఉద్యమంలో అమరులైన అమరులకు కుటుంబాలకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. ప్రియాంక గాంధీనీ ఏ హొదాలో రెండు గ్యారంటీలకు అమలు చేయడానికి పిలుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని ఎలా పిలుస్తారు? అని ప్రశ్నించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ఇంద్రవెల్లి సభకు అయిన ఖర్చు ఎంత.. అని ప్రశ్నించారు. నిత్యం ఢిల్లీ వెళ్ళడానికి స్పెషల్ ఫ్లైట్, చార్టెడ్ ఫ్లైట్ లు వేసుకొని వెళ్తున్నారని అన్నారు. ఇదంతా ప్రభుత్వ ఖర్చుతో వెళ్తున్నారు కదా.. కేసీఅర్ కుటుంభం పై పడి ఏడిచారు రేవంత్ రెడ్డి అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు రేవంత్ కుటుంబ సభ్యులు ఏమి చేస్తారన్నది సమయం వచ్చినప్పుడు చెబుతామన్నారు. 23 మంది రాజకీయ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చారని అన్నారు. రేవంత్ రెడ్డి నోట ఏనాడూ జై తెలంగాణ నినాదం రాలేదని అన్నారు. ఒక్కనాడు కూడా అమరులకు నివాళులు అర్పించ లేదని మండిపడ్డారు. ఒక్క అమరవీరుల కుటుంబాన్ని పరామర్శించలేదన్నారు. మాది కుటుంబ పార్టీ అంటున్న రేవంత్, మొన్నటి ఎన్నికల్లో 22 కాంగ్రెస్ లోని కుటుంబాలకు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చారు? నిజామాబాద్ నుంచి నేను పోటీ చేయాలా ? లేదా ? అన్నది బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుంటుందన్నారు. నిజామాబాద్ నుంచి పోటీ చేయాలా లేదా చెప్పండి అంటూ ప్రశ్నించారు. మేము పడగొట్టడం కాదు%ా%ఖమ్మం ,నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలే కాళ్లు పట్టుకుని లాగుతారన్నారు. అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ ఇద్దామని రేవంత్ అనుకున్నారు%ా%కానీ నల్గొండ నేతలు అడ్డుకున్నారు అన్నది అందరికి తెలుసన్నారు.

## హైదరాబాద్‌లో బ్లడ్, ప్లాస్మా సీరం అక్రమంగా అమ్మకాలు

మొదటి పేజీ తరువాయి



బ్యాంక్, న్యూలైఫ్ బ్లడ్ సెంటర్, ఆర్ఆర్ బ్లడ్ బ్యాంక్‌లో సోదాలు జరిపారు. క్లిమెన్స్, క్లినోవి రీసెర్చ్, నవరీచ్ క్లినిక్, జీ7 ఎనర్జీ, క్యూపీఎస్ బయోసర్వీస్‌లో తనిఖీలు నిర్వహించారు. శిల్ప మెడికల్, జెనీరైస్ క్లినిక్, వింప్టా ల్యాబ్స్‌లోనూ డ్రగ్ అధికారుల దాడులు చేపట్టారు. ముసాపేట బాలాజీనగర్‌లోని హీమో ల్యాబొరేటరీస్‌లో చేపట్టిన తనిఖీల్లో అక్రమంగా బ్లడ్, ప్లాస్మా, సీరం నిల్వలను అధికారులు గుర్తించారు. అక్రమంగా హ్యూమన్ ప్లాస్మాలను అమ్ముతున్న ముఠాను అరెస్ట్ చేశారు. సంఘటన స్థలం నుంచి భారీగా ప్లాస్మా యూనిట్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బ్లడ్ బ్యాంకుల ద్వారా సేకరించిన రక్తం నుంచి ప్లాస్మా, సీరం తీసి రీప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సేకరించిన హ్యూమన్ ప్లాస్మాను బ్లాక్ మార్కెట్‌లో రూ, వేలకు అమ్ముతున్నట్లు తేలింది. దాదాపు ఎనిమిదేళ్లుగా కేటుగాళ్లు ఈదందా సాగిస్తున్నట్లు సమాచారం.

## కవిత దుర్వినియోగంపై మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): ప్రజాసొమ్ము దుర్వినియోగం గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేదని మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నాడు మంత్రి సురేఖ మీడియాతో మాట్లాడుతూ భద్రాద్రి సీతారాములకు కేసీఆర్ మనవడు ఏ హోదాలో పట్టు వస్త్రాలు తీసుకెళ్లారని ప్రశ్నించారు. ఆ సొమ్ము కేసీఆర్ సొంత డబ్బులు కాదని.. ప్రజల సొమ్ము అని నిలదీశారు. కల్వకుంట్ల కుటుంబం, బీఆర్ఎస్ నేతలు ప్రజల సొమ్మును అప్పనంగా దోచుకు తిన్నారని ధ్వజమెత్తారు. కవిత లిక్కర్ స్కాంలో ప్రజల సొమ్మును దొచుకోలేదా అని ప్రశ్నించారు. కవిత బీజేపీ కేంద్ర అగ్రనేతల కాళ్లు మొక్కి ఆ కేసు నుంచి తప్పించుకోలేదా అని నిలదీశారు. కవిత ఎక్కడ నుంచైనా ఎంపీగా పోటీ చేయొచ్చుని.. ఆమెను తెలంగాణ ప్రజలు ఓడగొట్టి ఇంటికి పంపుతారని మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా కవిత వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. తాము తెలంగాణ ప్రజలకు జవాబుదారీగా ఉంటామని, బీఆర్ఎస్ నేతలకు అసలే కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై చిల్లర విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. కవిత మహాత్మ జ్యోతిరావుపూలే గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పూలే గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బతుకమ్మ, జాగృతి పేరుతో ప్రజల్లో ఉండాలని కవిత చూస్తున్నారని ఆమె పప్పులు ఇక ఉడకవని మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు.

## ప్రియాంక గాంధీని అడ్డుకుంటామన్న కవితపై ధ్వజమెత్తిన మంత్రి సీతక్క


తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ అగ్ర నేత ప్రియాంక గాంధీని అడ్డుకుంటామన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కవిత ప్రియాంక కాలి గోటికి కూడా సరిపోదని మండిపడ్డారు. ఇంద్రవెల్లి సభ చూసిన బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక అక్కసు వెళ్ల గక్కుతున్నారని విమర్శించారు. ప్రియాంకది త్యాగాల కుటుంబం అయితే.. కవితది అమరుల త్యాగాల మీద రాజభోగాలు అనుభవిస్తున్న కుటుంబమని ధ్వజమెత్తారు. ఇంద్రవెల్లి సభ పార్టీ నిధులతో నిర్వహించాం, బీఆర్ఎస్ లా ప్రజాధనం దుర్వియోగం చేయడం లేదని సీతక్క చెప్పారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని వాళ్ల ఎస్టేట్ గా భావించి దోచుకున్నారని విమర్శించారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు. పదే పదే ప్రభుత్వాన్ని కూల్చేస్తామంటున్న బీఆర్ఎస్ కు ఎందుకంత అక్కసని ప్రశ్నించారు. మాజీ సీఎస్ సోమేష్ కుమార్ సాగు చేయని భూమికి రూ.14 లక్షల రైతుబంధు తీసుకున్నారు.. ఇలా కోట్లాది రూపాయల రైతుబంధు మింగిన వారెవరో కక్కిస్తామన్నారు. అసలైతన రైతులకు రైతుబంధు ఇస్తామని చెప్పారు.

## గో రూరల్ ఇండియా సంస్థ నిర్వాహకుడు అరెస్ట్ కావాడాన్ని స్వాగతించిన టీఎస్ఆర్టీసీ

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రకటనల ఒప్పందం మేరకు చెల్లించాల్సిన రూ.21.73 కోట్లను మోసం చేసిన కేసులో గో రూరల్ ఇండియా సంస్థ నిర్వాహకుడు వి.సునీల్ అరెస్ట్ కావాడాన్ని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) యాజమాన్యం స్వాగతిస్తోంది. ఒప్పందాలను ఉల్లంఘించి బకాయిలను ఎగవేసే సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ రీజియన్లలో తిరిగే మెట్రో ఎక్స్ ప్రెస్, మెట్రో డీలక్స్ బస్సుల్లో ప్రకటనల కోసం గో రూరల్ ఇండియా అనే యాడ్ ఏజెన్సీ 2015 సెప్టెంబర్ లో టీఎస్ ఆర్టీసీతో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఆరు సంవత్సరాలకు గాను 2021 సెప్టెంబర్ వరకు అగ్రిమెంట్ చేసుకుంది. ఆ ఒప్పందం ప్రకారం సకాలంలో లైసెన్స్ ఫీజును ఆ సంస్థ చెల్లించలేదు. హైదరాబాద్ రీజియన్ లో రూ.10.75 కోట్లు, సికింద్రాబాద్ రీజియన్ లో రూ.10.98 కోట్లు బకాయిలున్నాయి. టీఎస్ ఆర్టీసీ ఎండీగా సజ్జనార్ బాధ్యతలు చేపట్టిన తర్వాత పెండింగ్ బకాయిలపై సమీక్ష జరిపారు. సకాలంలో లైసెన్స్ ఫీజు చెల్లించని సంస్థలపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల నేపథ్యంలో గో రూరల్ ఇండియా అనే యాడ్ ఏజెన్సీకి పలుమార్లు లీగల్ నోటీసులను సంస్థ జారీ చేసింది. ఆ నోటీసులకు స్పందించిన యాడ్ ఏజెన్సీ రూ.55 లక్షలకు ఇచ్చిన చెక్ లకు ఇచ్చింది. అవి చెల్లలేదు. ఈ మోసంపై అఫ్జల్ గంజ్, మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్లలో వేర్వేరుగా టీఎస్ ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ కేసు హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ కు బదిలీ అయింది. విచారణ చేపట్టిన దర్యాప్తు అధికారులు గో రూరల్ ఇండియాసంస్థ నిర్వాహకుడు వి.సునీల్ ను శుక్రవారం అరెస్ట్ చేశారు. ఉద్దేశపూర్వకంగా లైసెన్స్ ఫీజులను ఎగవేసే సంస్థలపై నిబంధనల మేరకు టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకుంటుంది. బకాయిలు చెల్లించకుండా మోసాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలుంటాయని స్పష్టం చేసింది.

## నాలుగవ రోజు కస్టడీలో హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ

### బినామీలు, బ్యాంకు లాకర్ల గురించి ఆరా తీస్తున్న ఏసీబీ అధికారులు



హైదరాబాద్, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణను ఏసీబీ అధికారులు నాలుగవ రోజు కస్టడీలోకి తీసుకున్నారు. శివ బాలకృష్ణను విచారిస్తున్న అధికారులు అతడి బినామీలు, బ్యాంకు లాకర్ల గురించి ఆరా తీస్తున్నారు. రెరా కార్యదర్శిగా ఉన్న సమయంలో ఎవరెవరు బాలకృష్ణకు సహకరించారు అనే దానిపై విచారణ చేపట్టారు. బయటపడ్డ ఆస్తులు ఎలా సమకూరాయన్న అంశాలపై బాలకృష్ణ నుంచి ఏసీబీ అధికారులు వివరాలు రాబడుతున్నట్లు సమాచారం. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో అరెస్ట్ అయిన శివబాలకృష్ణను ఏసీబీ కోర్టు 14 రోజుల పాటు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. అలాగే ఎనిమిది రోజుల పాటు ఏసీబీ కస్టడీకి నాంపల్లి కోర్టు అనుమతించింది. ఇప్పటికి మూడు రోజుల పాటు శివబాలకృష్ణను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఈ క్రమంలో భారీగా అక్రమస్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మూడు రోజుల కస్టడీలో వందల డాక్యుమెంట్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బాలకృష్ణకు సంబంధించిన మూడు బ్యాంక్ లాకర్లను శుక్రవారం అధికారులు తెరిచారు. మూడు లాకర్స్‌లో పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు ఏసీబీ స్వాధీనం చేసుకుంది. బాలకృష్ణ తన అక్రమ సంపాదన అంతా బంగారం, భూముల రూపంలో మార్చినట్టు ఏసీబీ గుర్తించింది. బాలకృష్ణను శుక్రవారం తాను పనిచేస్తున్న రేరా కార్యాలయానికి తీసుకెళ్లిన ఏసీబీ అధికారులు.. అక్కడ ఉన్న బాలకృష్ణ బీరువాని బద్దలు కొట్టి భారీగా ఆస్తుల డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నారు. తన కుటుంబసభ్యుల పేర్లతో కొనుగోలు చేసిన భూముల పక్కనే బినామీల పేర్లతో భూములను బాలకృష్ణ రిజిస్ట్రేషన్ చేయించాడు. బినామీల పేర్లతో భూమి పాస్‌పుస్తకాలు బయటపడ్డాయి. దీంతో బినామీలకు కూడా ఏసీబీ అధికారులు నోటీసులు పంపించారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# జరగబోయే నేరంపై ఎఐ నిఘా?

పోలీసు వ్యవస్థ కన్నా ముందే నేరాన్ని పసిగట్టేంత దమ్ము ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ వుంటుందా? అలా అయితే అట్లాంటిక్‌లో ఈ టెక్నాలజీని అన్ని రంగాల్లోనూ ఉపయోగిస్తున్నా అక్కడి క్రైమ్ రేట్ తగ్గుముఖం పట్టడం లేదు ఎందుకని..? ఇలా చాలా అనుమానాలకు దారి తీస్తోంది సరికొత్త టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. చాలా దేశాల్లో పోలీసు శాఖల్లో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎఐ) సేవలను వినియోగించుకోవడం ఈ మధ్య కాలంలో గణనీయంగా పెరిగిందనే చెప్పాలి. అమెరికాలోని సారా అనే మహిల గృహ హింస ఎదుర్కొంటున్నాని, తక్షణమే సహాయం చేయాలంటూ తన ఫోన్ నుండి ఎమర్జెన్సీ నంబర్‌కు డయల్ చేశారు. తన మాజీ భర్త దౌర్జన్యంగా ఇంట్లోకి ప్రవేశించడానికి ప్రయత్నాలు చేయడం చూసి ఆమె భయపడిపోయారు. కాల్ సెంటర్ వ్యక్తితో సారా మాట్లాడుతుండగానే ఆ కాల్‌ను ఎఐ సాఫ్ట్‌వేర్ సిస్టమ్ ట్రాన్స్ స్రైబ్ చేస్తుంది. అందతా బ్రిటన్ పోలీసు డేటాబేస్‌లో నిక్షిప్తమవుతుంది. సారా తన మాజీ భర్త పూర్తి పేరు, జన్మించిన తేదీని చెప్పగానే, ఆ ఎఐ సారా చెప్పిన వివరాలతో డేటాబేస్‌లో వెతికి, ఆమె మాజీ భర్తకు సంబంధించిన వివరాలను గుర్తిస్తుంది. అందులో అతడి దగ్గర గన్ లైసెన్స్ కూడా వుందన్న వివరాలు కనిపించాయి. పోలీసులు ఆ సమాచారం తెలుసుకొని సాధ్యమైనంత త్వరగా ఆమెకు సాయం చేసుందుకు పోలీసులు సంఘటనా స్థలానికి బయల్దేరి వెళ్ళారు. అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ఇచ్చిన సమాచారం తప్పని పోలీసులు గుర్తించారు. 2023 లో హంబర్‌సైడ్ పోలీసులు ఎఐ ఎమర్జెన్సీ కాల్ సాఫ్ట్‌వేర్ సర్వీస్‌ను మూడు నెలల పాటు ప్రయోగాత్మకంగా వినియోగించిన సమయంలోనే ఇటువంటి ఒక ట్రయల్ బేస్డ్ టెస్ట్‌ను నిర్వహించారు. అన్‌ట్రైట్ అనే ఎఐ స్టార్టప్ సంస్థ రూపొందించిన ఈ ఎఐ సాఫ్ట్‌వేర్ సాయంతో రోజూ హంబర్‌సైడ్ విభాగానికి వచ్చే వేల కాల్స్‌ను అటెండ్ చేయడానికి వాటిని విశ్లేషించి మరింత సమర్థవంతంగా, వేగంగా పని చేయడానికి వీలు కలుగుతుందని అన్‌ట్రైట్ సంస్థ చెబుతోంది. ఆ సాఫ్ట్‌వేర్ రూపొందించేందుకు హంబర్‌సైడ్‌లో రెండేళ్ళ కాలానికి సంబంధించిన గృహహింస కేసుల డేటాను సేకరించి వినియోగించుకున్నారు. తాము రూపొందించిన ఎఐ సాఫ్ట్‌వేర్ ఆపరేటర్లకు అసిస్టెంట్‌గా పని చేయడమే కాకుండా, వారి శ్రమను చాలా వరకు ఆదా చేస్తుందని, ఆ సమయంలో మరింత సమర్థవంతంగా వారు పని చేసేందుకు దోహదపడుతుందంటున్నారు సంస్థ కో ఫౌండర్, చీఫ్ ఎగ్జిక్యూటీవ్ కమీలా. అన్‌ట్రైట్ ఎఐ స్టార్టప్ సంస్థ రూపొందించిన ఎఐ మోడల్ ఎక్కువ మొత్తంలో సమాచారాన్ని విశ్లేషిస్తుంది. ప్రతి కాల్‌కు సంబంధించిన ఆడియో ట్రాన్స్ స్క్రిప్ట్ ఫైల్‌ను విశ్లేషించి దాని ఆధారంగా ఆ కాల్ ప్రాధాన్యాన్ని నిర్ధారిస్తుంది. ఆ ప్రాధాన్యతను పరిగణనలోకి తీసుకొని స్కోరింగ్ ఇస్తుంది. ఆ వచ్చే ఫలితాన్ని బట్టి పోలీసు అధికారి ఎలా స్పందించాలో కూడా సూచిస్తుంది. ఆ స్కోర్‌ను తక్కువ, మధ్య, అత్యధిక స్థాయి స్కోరింగ్ అంటూ విభజించారు. ఎక్కువ స్కోర్ వచ్చిందంటే పోలీసు అధికారి ఐదు లేదా పది నిమిషాల్లోగా కాల్ చేసిన ఘటనా స్థలికి చేరుకోవాలని అర్థం. అన్‌ట్రైట్ సంస్థ చెబుతున్న దాని ప్రకారం ఎఐ సాఫ్ట్‌వేర్‌తో ఆపరేటర్ల సమయంలో మూడో వంతును ఆదా అవుతుంది. అంతేకాక ప్రతి కాల్‌కు కేటాయించే సమయం తగ్గిపోతుందని కమీలా చెప్పారు.

**ఊహించని రీతిలో సేవలు**

ఎఐ మోడల్‌కు నమూనా పరీక్షలు నిర్వహించిన అనంతరం, తర్వాత దశలో ప్రత్యక్ష పరిశీలన నిర్వహిస్తారు. అందుకోసం అన్‌ట్రైట్ సంస్థ ఇప్పటికే ఎమర్జెన్సీ సర్వీసు విభాగాలు పోలీసులను సంప్రదించింది. పోలీసుల దర్యాప్తులో సహకారంతో పాటు, కేసుల పరిష్కారాల్లోనూ ఉపయోగపడే సమర్థత కృత్రిమ మేధకు వుంది. గత డేటాను విశ్లేషించి మనుషుల కంటే వేగంగా పని చేయగలదు. అయితే కొన్ని చోట్ల సాంకేతిక లోపాల కారణంగా తప్పులు జరుగుతున్నాయి. ఉదా? నిరుడు అమెరికాలో ఎఐ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ నల్ల జాతీయులను గుర్తించడంలో విఫలమైందని, ఎఐ సాఫ్ట్‌వేర్ ఆధారంగా కొంత మంది అమాయకులు అరెస్టయ్యారని వార్తలు వచ్చాయి. అమెరికాలో శాన్‌ఫ్రాన్సిస్కో, సియాటెల్ వంటి నగరాల్లో వీటి వినియోగాన్ని నిషేధించారు. అయితే అట్లాంటిక్ ఇరువైపులా వున్న ప్రాంతాల్లో పోలీసు శాఖల్లో వీటి వినియోగం క్రమేణా పెరిగింది. యుఎస్ యాంటీ సర్వైలెన్స్ ప్రెజర్ గ్రూప్ సర్వైలెన్స్ టెక్నాలజీ ఓవర్ సైట్ ప్రాజెక్టు (స్టాప్) సంస్థ అధినేత ఆల్బర్డ్ కాఫ్నా మాత్రం చాలా మార్పుల పట్ల సంతోషంగా లేరు. "ఫేషియల్ రికగ్నిషన్ కోసం భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టారు. అలా రూపుదిద్దుకొన్న సాఫ్ట్‌వేర్‌లు కొన్ని కేసుల్లో ఆధారాలు తగినన్ని లభించినప్పటికీ నల్ల జాతీయులు, లాటిన్, ఆసియా ప్రజల పట్ల పక్షపాత వైఖరితో వున్నట్లు కనిపించింది" అని అన్నారు. ఆ కారణంగా ఏ తప్పూ చేయని వారు కూడా దోషులని ఆ సాఫ్ట్‌వేర్ తేల్చేస్తుంది. కృత్రిమ మేధ ఆధారంగా అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్‌లు మూడు ముఖ్యమైన అంశాల్లో ఉపయోగపడతాయి. వాటిల్లో మొదటిది లైవ్ ఫేషియల్ రికగ్నిషన్. ఇది నిజమైన వ్యక్తి చిత్రాన్ని క్యాప్చర్ చేసుకొని తన దగ్గరున్న సమాచారంతో వెతికి, ఆ వ్యక్తి ఎవరో చెప్తుంది. రెండోది గత చిత్రాల్లోని ముఖాలను గుర్తించడం. ఈ పని చేయడం ద్వారా ఆ వ్యక్తి ముఖాన్ని, డేటాబేస్‌లో వేల సంఖ్యలో వున్న చిత్రాలతో పోలుస్తుంది. మూడో అంశం ఏమిటంటే ఆపరేటర్ ఫేష్ రికగ్నిషన్‌ల ఆధారంగా అనుమానితుడి పూర్తి వివరాలు తెలుసుకోవడం. ఆపరేటర్ ఆ వ్యక్తి ఫోటోను తీసుకొని ఆ సాఫ్ట్‌వేర్‌కు ప్రోగ్రామింగ్ చేసిన ఇమేజ్ డేటాబేస్‌లో వివరాల కోసం అన్వేషిస్తారు. 2023 అక్టోబర్‌లో యుకె పోలీసింగ్ శాఖ మంత్రి క్రిస్ ఫిలిప్ మాట్లాడుతూ "రానున్న ఏడాదిలో యుకెలోని పోలీసు శాఖ అంతటా ఫేషియల్ రికగ్నైజ్ సాఫ్ట్‌వేర్ వినియోగం రెట్టింపు చేస్తాం" అని చెప్పారు. అదే సమయంలో యుకెలోని నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ (ఎన్‌ఫిఎల్) మెట్రోపాలిటన్, సౌత్ వేల్స్ పోలీసు విభాగం వినియోగిస్తున్న మూడు వేర్వేరు ఎఐలను వేర్వేరుగా పరిశీలించింది. తమ పరిశీలనలో టెక్నాలజీ పరంగా దొర్లే పొరపాట్లను అధిగమిస్తూ ఆధునిక టెక్నాలజీతో ఎఐ టూల్స్ అభివృద్ధి చెందాయని తేల్చారు. వెస్ట్ మిడ్ ల్యాండ్ పోలీసులు మరో అడుగు ముందుకేసి కొత్త సాంకేతిక పరికరాలను విశ్లేషించేందుకు ఎథిక్స్ కమిటీని వేయాలని నిర్ణయించారు. ఆ కమిటీకి యూనివర్శిటీ ఆఫ్ నార్తంబ్రియాకు చెందిన ప్రొఫెసర్ మారియన్ ఒస్వాల్డ్ నేతృత్వం వహించనున్నారు.

# నాయిని సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరికలు



హన్మకొండ, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 5వ డివిజన్ సుందరయ్య నగర్ నుండి స్థానిక డివిజన్ కార్పోరేటర్ పోతుల శ్రీమాన్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ప్రజాభవన్ లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సంధర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి ఖండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శిరబోయిన సారంగపాణి, శ్రియబోయిన కోమల, గోపాల్ రావు, హేమలత తదితరులు ఉన్నారు. అనంతరం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక విధానాలకు విసుగుచెంది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అందరు కలిసి కట్టుగా పని చేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేసుకోవాలి అని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కొ-ఆర్డి నేటర్ కేతిడి దీపక్ రెడ్డి, స్థానిక నాయకులు ఓబీసీ డిపార్ట్మెంట్ పశ్చిమ వైస్ ఛైర్మన్ శిరబోయిన సతీశ్, మహిళా నాయకురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్స్ అందరూ ఓటరు నమోదు చేసుకోవాలి

## తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి



టేకుమట్ల, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలోని గ్రాడ్యుయేట్స్ అందరూ ఓటరు నమోదు చేసుకోవాలని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మరియు జిల్లా నాయకులతో శనివారం టేకుమట్ల మండలంలోని పలు గ్రామాలలో టీం సభ్యులతో పర్యటించి యువత అందరిని కలవడం జరిగింది. పెద్ద ఎత్తున ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టాలని ఈనెల ఆరవ తేదీ వరకు మాత్రమే కడుగు ఉన్నందున ప్రతి ఒక్కరూ వెంటనే ఆన్లైన్లో గాని దగ్గర్లో ఉన్నవాళ్లు ఆఫ్లైన్లో కానీ వెంటనే పట్టభద్రుల ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ ఓటర్లందరూ కూడా నమోదు చేసుకోవాలి గతంలో ఓటేసిన వారు కూడా నమోదు చేసుకోవాలి ఎవరైనా ఆన్లైన్లో నమోదు చేసుకున్న వారిని ఎమ్మార్వోలు గాని బిఎల్ గాని సర్టిఫైడ్ కాపీలు ఇవ్వమని అడిగితే వెంటనే మన టీం సంప్రదించండి సదరు అధికారులతో మేము మాట్లాడతాము అని రవి పటేల్ టీం సభ్యులకు చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరూ కూడా శ్రద్ధతో పనిచేసి రాబోవు పట్టభద్రుల ఎలక్షన్స్ లో తీన్మార్ మల్లన్నను ఈసారి భారీ మెజారిటీతో గెలిపించాలని రవి పటేల్ అన్నారు. అన్ని మండలాల అధ్యక్షులు మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు జిల్లా నాయకులు ప్రతి ఒక్కరికి ఈ విషయం చేరవేసే విధంగా కృషి చేయాలని రవి పటేల్ విజ్ఞప్తి చేశారు.

# మోదుగు రాములు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

## బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి



మంగపేట, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ సూచన మేరకు శుక్రవారం మంగపేట మండల రాజుపేట గ్రామానికి చెందిన మోదుగు రాములు ఇల్లు గురువారం రోజున రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అగ్ని ప్రమాదం లో ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోవడంతో రాజుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రూ సమ్మయ్య ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 14,500 రూపాయలతో, పాటు బియ్యం నిత్యావసర సరుకులు అందజేసి దైర్యం చెప్పి అన్ని వేళల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, బ్లాక్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, యస్సి సెల్ మండల అధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి, మండల సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ, మాజీ సర్పంచ్ చందర్లపాటి శ్రీనివాస్, విరరెడ్డి, చెంచ్చయ్య, గంగేర్ల రాజరాత్నమ్, ముక్కెర నర్సయ్య, విరవల్లి సుధాకర్, పైయ్యావుల బాబారావ్, అల్లాపాటి శ్రీను, ఎం నరేందర్, సత్యనారాయణ రెడ్డి, చదలువడ నర్సయ్య,మోర్తల భాస్కర్ రెడ్డి, మలిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొమరం నర్సయ్య టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవి కళాశాలలో ఘనంగా సాంప్రదాయ దినోత్సవ వేడుకలు






హనుమకొండ, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాల, కిషన్ పుర హనుమకొండ యందు సాంప్రదాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాగ్దేవి కళాశాలల సెక్రెటరీ కరస్పాండెంట్ డాక్టర్ దేవేందర్ రెడ్డి, అకాడమిక్ చైర్మన్ డాక్టర్ సిహెచ్ వాహిని దేవి హాజరు కాగా విశిష్టాఅతిథిగా ఎస్ఎస్విఎన్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథి ప్రొఫెసర్ శర్మ మాట్లాడుతూ ప్రపంచంలో మన సంస్కృతి సాంప్రదాయాలకి ప్రత్యేక స్థానం ఉందని పూర్వపు కాలపు మన ఆచార వ్యవహారాలను కాపాడుకుంటూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని తద్వారా వైభవ భారతదేశాన్ని నిర్మించాలని కోరారు. భారతదేశంలో సగానికి పైగా యువత ఉందని వారి శక్తి సామర్థ్యాలను మన సాంప్రదాయాలను కాపాడడానికి తోడ్పడి రాబోవు తరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్, విద్యార్థులు అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు. వాగ్దేవి డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శేషాచలం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. మహేందర్ రెడ్డి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఫిజియోథెరపీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంపత్ రెడ్డి , ఎంబీఏ డైరెక్టర్ డాక్టర్ రాజిరెడ్డి వివిధ విభాగాల అధిపతులు కోర్సు కోఆర్డినేటర్స్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొని చాలా వైభవోపేతంగా సాంప్రదాయ దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అయోధ్య రాముని గుడి, పర్ణశాల, సమ్మక్క సారక్క, భద్రకాళీ మాత, లక్షదీప్ టూరిజం, బోనాల వంటి ప్రదర్శనలు అందించారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న అంజయ్య కి ఆర్ధిక సహాయం

## - అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కునూరు సాయి కుమార్ గౌడ్



రామన్నపేట, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): మండలంలోని బోగారం గ్రామానికి చెందిన కునూరు అంజయ్య అనారోగ్యం తో బాధపడుతూ రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంజయ్య ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రముఖ వ్యాపార వేత్త కునూరు సాయి కుమార్ గౌడ్ పరామర్శించారు. అనంతరం వారికి రూ.3000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే. మోయిన్, నరేష్ యాదవ్, అంతటి సంపత్, రాపోల్ నాగరాజు, సంతోష్, మణికంఠ, బాలకృష్ణ, వేణుమాధవ్, హరికృష్ణ, రాకేష్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# 4వ బెటాలియన్ ను సందర్శించిన స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్



మామునూర్, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): శనివారం తెలంగాణ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఐజి పి & ఎల్ ఎం. రమేష్ ఐపీఎస్ మామునూరులోని నాలుగో బెటాలియన్ మరియు అమ్మవారిపేట దగ్గర ఉన్నటువంటి నాలుగో బెటాలియన్ ఫైరింగ్ రేంజ్ ని సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ డి శివప్రసాద్ రెడ్డి, వరంగల్ క్రైమ్ డిసిపి డి మురళీధర్ ఐపీఎస్, అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్ రావు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శోభన్, రాజిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, అశోక్, దయాశిల, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులకు 4వ బెటాలియన్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ



మామునూర్, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): నాలుగో బెటాలియన్ "ఏ" కంపెనీ అన్యువల్ రిఫ్రెషర్ కోర్సులో భాగంగా కమాండెంట్ శ్రీ డి శివప్రసాద్ రెడ్డి ఆదేశానుసారం హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రం ను అధికారులు మరియు సిబ్బంది సందర్శించారు. ఈ సందర్భంగా మానసిక దివ్యాంగులకు పండ్లు మరియు నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి, ఆర్ఎస్ఐలు శ్రీహరి, కార్తీక్, మరియు" ఏ" కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# వినూతనంగా క్యాలెండర్ ఆవిష్కరణ



పెబ్బేరు, పిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు భగవంతు యాదవ్ మరియు కలం నిఘా రిపోర్టర్ చిరంజీవి లు గొడుగు ఎల్ల స్వామి, పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ రైతుల చేతుల మీదుగా కలం నిఘా క్యాలెండర్ ను ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు చాలా సంతోషం వ్యక్తం చేస్తూ రాజకీయ నాయకులతోనో లేదా పెద్ద పెద్ద అధికారులతోనో చేయించే ఆవిష్కరణ కార్యక్రమం మాలాంటి సన్నకారు రైతులతో చేయించటం చాలా సంతోషంగా ఉందని కలం నిఘా పత్రిక గ్రామ స్థాయితో పాటు మరేంతో ఉన్నత స్థాయిలో వుండాలని ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భగవంతు యాదవ్ మాట్లాడుతూ నిత్యం పేదప్రజల తరుపున ఏదో ఒకరకంగా కృషి చేస్తున్న కలం నిఘా యువత గుండెచప్పుడుగా నిలుస్తుందని, నిఖచ్చిగా వార్తలు రాసే దమ్మున్న పత్రిక కలం నిఘా అని అన్నారు.

# రామన్నపేట సిఐ ను కలిసి, సన్మానించిన సాయికుమార్ గౌడ్



రామన్నపేట, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): ఇటీవల కాలంలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు ను భోగారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ మోయిన్, జెల్లా శ్రీనివాస్, గోగు సురేష్, అంతటి సంపత్, బైకాని నరేష్, రాపోలు నాగరాజు, మెట్టు మధు, గోగు మహేష్, చల్ల అశోక్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న డిగ్రీ విద్యార్థికి ఆర్థిక సహాయం





**– అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూనూరు సాయికుమార్ గౌడ్**

రామన్నపేట, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): అనారోగ్యం తో బాధపడుతున్న రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి అంతటి ప్రశాంతి కి వారి స్వగ్రామం వలిగొండ మండలం, నాతాళ్ల గూడెం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ రూ.10000/- రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు బివిన్ యాదవ్, ఎస్కే. మోహిన్, రాపోలు నాగరాజు, అంతటి సంపత్, రాంబాబు, సాయికుమార్, మణికంఠ, సంతోష్, బాలకృష్ణ, వేణు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా

## ఎడ్ల మహేందర్ రెడ్డి

రామన్నపేట, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి (బర్ల )ఈశ్వరమ్మ(75) వయోభారంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్, జిల్లా నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి తరఫున వారి తండ్రి ఎడ్ల సుదర్శన్ రెడ్డి రూ.5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఎడ్ల మహేందర్ రెడ్డి సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్రె రమేష్, నకిరేకంటి ఎల్లయ్య, ఎడ్ల మల్లారెడ్డి, బాలనరసింహ, మాధవరెడ్డి, లింగస్వామి,



నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురం లో స్వపరిపాలన దినోత్సవం



రాజాపేట, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు చక్కటి విద్యా బోధనలు చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా బి. మానస కలెక్టర్ గా, బి. మణికాంత్. అడిషనల్ కలెక్టర్ గా, సౌమ్య ,జాయింట్ కలెక్టర్ గా, శ్రీవల్లి, డీఈవోగా కే భవాని, డిప్యూటీవో దనుష, ఎంఈఓ గా సాయి చరణ్, సీఈవోగా వైష్ణవి, అధికారులుగా వ్యవహరించి చక్కటి ప్రతిభ కనపరచారు. మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా అటెండర్లుగా పలువురు పాత్రలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు అరుణ కుమారి, శ్రీనివాస చారి, నవీన్, కే.రమేష్, బింగి భాస్కర్, నవమి నీరద, బాలభవాని, సత్యనారాయణ, పిఈటి సంపత్, నరేందర్ రెడ్డి, జి.శ్రీనివాస్ రెడ్డి, భవాని, సిఆర్పి పద్మావతి, చామంతి, తదితరులు సమావేశంలో పాల్గొని విజయవంతం చేశారు.

# అర్ధరాత్రి ఇంట్లో దొంగల భీభత్సం

**– బంగారం వెండి నగదును దోచుకెళ్లిన దొంగలు**



రాజన్న సిరిసిల్లా, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): తంగళ్లపల్లి మండలంలోని ఓబులాపురం గ్రామంలో బత్తుల ఎల్లవ్వ భర్త ఎల్లయ్య తన పెద్దకొడుకు నూతన ఇంట్లో నిద్రించడానికి వెళ్తే వారి కదలికలను గమనించిన దుండగులు ఇంటి యజమానులు ఎవరు లేని సమయంలో అర్ధరాత్రి ఇంట్లో చొరబడి 50 తులాల వెండి, తులం బంగారం, ముప్పైవేల రూపాయలు ఎత్తుకెళ్లినట్లుగా ఇంటి యజమానులు తెలిపారు. స్థానిక ఎస్సై ప్రశాంత్ రెడ్డి, క్లూస్ టీం వచ్చి వేలిముద్రల



నమూనాలను సేకరించి పాత నేరస్తుల వేలిముద్రాలతో పోల్చి చూస్తున్నట్లు సమాచారం.

పోలీసులు ఇంటి యజమాని ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించి కేసునమోదు చేసుకొని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

# సమయాన్ని జీవితంలో సరిగ్గా వినియోగించుకోవాలి

**– విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం శిక్షణా ఏర్పాటు**

రాజన్న సిరిసిల్లా, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ లోని మహాత్మా జ్యోతిభాపూలే బాలికల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు ఇంపాక్ట్ డైరెక్టర్ కుతాడి తిరుపతి ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 600 మందికి పైగా విద్యార్థినిలు పాల్గొన్నారు ఇంపాక్ట్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట్రావుహా విద్యార్థులకు సమయాన్ని జీవితం లో సరి అయిన పద్ధతి లో వినియోగించుకోకుంటే ఎదురయ్యే సమస్యల గురించి వివరిస్తూ తమకు ఉన్న సమయాన్ని సక్రమంగా వినియోగించి ఉన్నత శిఖరాలకు చేరే విధానాన్ని వివరించారు. ఇంపాక్ట్ డైరెక్టర్ సయ్యం సాయిబాబు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల యొక్క విలువ అర్థం చేసుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గౌరవించి వారు నేర్పే పాఠాలు నేర్చుకోవాలన్నారు. ఇంపాక్ట్ డైరెక్టర్ కుతాడి తిరుపతి విద్యార్థులు ఉన్నతమైన విజయాలు సాధించినప్పుడు కలిగే ఆనందాన్ని వివరిస్తూ చదువు యొక్క



గొప్పతనాన్ని, విద్య వల్ల సమాజం లో పెరిగే గౌరవం గురించి వివరించారు. విద్యార్థులు ఇప్పుడు తీసుకునే నిర్ణయాలే తమ జీవిత మలుపులు గా మారుతాయి అని అన్నారు. ఇంపాక్ట్ ట్రైనర్ మదన్ మోహన్ చారి మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ లక్ష్య సాధనకు ప్రయత్నం చేయాలనన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ఈరోజు మేము జీవితం లో ఇప్పటివరకు నేర్చుకోనటు వంటి ఎన్నో కొత్త కొత్త విషయాలు నేర్చుకున్నామన్నారు. ఇక నుండి మాకు ఉన్న సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని గొప్ప గొప్ప విజయాలు సాధిస్తామన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు ఇంపాక్ట్ సభ్యులనుండి ఆటోగ్రాఫ్ లు తీసుకొన్నారు. కార్యక్రమం అనంతరం కళా శాల ప్రిన్సిపాల్ శ్యామల మేడం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట్రావు, ఇంపాక్ట్ డైరెక్టర్ కుతాడి తిరుపతి, ఇంపాక్ట్ డైరెక్టర్ సాయిబాబు ను ఘనంగా సన్మానించి సత్కరించారు.



# నోటు పుస్తకాల పంపిణీ

రాజపేట, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, రఘునాథపురం గ్రామంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో వచ్చే విద్యా సంవత్సరానికి ప్రతి విద్యార్థికి నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయాలనే లక్ష్యంగా వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం జన్మదినం జరుపుకుంటున్న చిన్న గౌరాయిపల్లి ఉపసర్పంచ్ గంజి పాండురంగం వారి తరఫున కొన్ని నోటు పుస్తకాలు వివేకానంద యువజన సంఘానికి అందజేశారు. ఇలా అందరి నుండి సేకరించిన పుస్తకాలు వచ్చే విద్యా సంవత్సరానికి స్కూల్లో




విద్యార్థులందరికీ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు బల్ల యాదేశ్, ఉపాధ్యక్షుడు బింగి రాజు, బల్ల రాజు, భోగ శీను, కొంగరి రాజు, బింగి దీపక్, గోలి కిరణ్, గోలి భాను, పిట్టల సత్యనారాయణ, నల్ల శంకర్, బండారి రాజు, గడ్డం శేఖర్, లోక ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను విస్మరిస్తున్న ఉద్యానవన శాఖా అధికారులు

**– పంట సాగు పై అదికారులకు అవగాహన ఉన్నదా లేదా**

**– అవగాహన లేక సాగుకు దూరంగా రైతులు ఎందుకు ఉంటున్నారు**

**– ఫోన్ లోను తప్పుడు సమాచారం**

**– విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు**

**– నల్లగొండ నియోజకవర్గ 2023 శాసనసభ పార్టిసిపేట్ అభ్యర్థి గోలి సైదులు**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): ప్రపంచానికి అన్నం పెట్టె ధాతా రైతు, అలాంటి రైతులకు వారు సాగులపై కనీసము వారికిఅవగాహన కల్పించాల్సిన అదికారులు ఉద్యానవన శాఖా అదికారులు. సన్న చిన్న కారు రైతులకు పండ్లు కూరగాయల తోటలు వాటితో పాటు ఇతర పంటలపై అవగాహన కల్పించి వారి అభివృద్ధికి కృషి చేయాల్సిన జిల్లా హార్టికల్చర్ అధికారులు సన్న చిన్న కారు రైతులను పూర్తిగా విస్మరిస్తున్నారని నల్లగొండ నియోజక వర్గ శాసనసభ పార్టీసిపేట అభ్యర్థి గోలి సైదులు ఆరోపించారు. అసలు పంటలసాగు పై ఈ ఉద్యానవన శాఖా అదికారులకు అవగాహన ఉన్నదా లేదా అనే సందేహం కలుగుతున్నది. వారికి అవగాహన ఉంటే రైతులకు కనీసం ఫోన్ ద్వారా అడిగినా కూడా తప్పుడు సమాచారము ఇస్తున్నారు. అందుకు ఒక ఉదాహరణ శనివారం జిల్లాలోని సన్న, చిన్న కారు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకుందామని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గల హార్టికల్చర్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ సిబ్బందితో మాట్లాడి అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లా లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, జిల్లాలో సాగు చేస్తున్న పంట వివరాలను తెలుసుకుందామని హార్టికల్చర్ కార్యాలయానికి వెళితే ఘన వన శాఖ అధికారి లేరని తెలిపారు. ఫోన్లో సంప్రదించగా ఉద్యానవన శాఖ అధికారినిమేము కమిషనర్ ఆఫీస్ లో మీటింగ్ లో ఉన్నామని మీకేమైనా సమాచారం కావాలంటే కార్యాలయంలోని హెచ్ఓ వద్దా తీసుకోవాలని తెలిపినట్లు పేర్కొన్నారు. కార్యాలయంలో ఉన్న హెచ్ ఓ ను సంప్రదించగా కూరగాయల తోటలకు ప్రభుత్వ సహాయం రెండు సంవత్సరాల నుండి అందడం లేదు. బడ్జెట్ మొత్తం పామాయిల్ చెట్ల పైనే పెడుతున్నట్టు తెలిపారని, ఓ కార్పొరేట్ కంపెనీ నుండి చెట్లను కొనుగోలు చెప్పినట్లు చెప్పారని పేర్కొన్నారు. రైతులను ఎందుకు అందుబాటులో ఉండలేదని అడగగా తక్కువ సిబ్బంది ఉన్నారని పని భారం అవుతుందని అన్నట్లు తెలిపారు. మరో హెచ్ ఓ ఎక్కడికి వెళ్లారని అడగగా తన బంధువులు చనిపోయినరని చెబితే కనీసం నల్లగొండ నియోజకవర్గంలోని వివరాలు తెలుసుకుందామని మరో తిప్పర్తిలో డ్యూటీలో ఉన్నాను సార్ అని చెప్పడం జరిగింది. నాగార్జునసాగర్ పరిధిలో ఉన్న హెచ్ ఓ కి కాల్ చేయగా మేము పనిలో ఉన్నాం అని కాల్ కట్ చేశారని తెలిపారు. జిల్లాలోని సన్న, చిన్న కారు రైతుల సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్దామని సంప్రదించగా కమిషనర్ కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ విషయాన్ని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపినట్లు పేర్కొన్నారు. కమిషనర్ కార్యాలయంలోని మీటింగ్ లో ఉన్నట్లు చెప్పిన విషయాన్ని కార్యాలయ సిబ్బందికి చెప్పగా కమిషనర్ కార్యాలయంలో సమావేశం ఏం లేదని మేడం నల్లగొండలోనే ఉన్నారని చెప్పినట్లు తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారులు విధులు సక్రమంగా నిర్వహించకుండా సన్న చిన్న కారు రైతులను నిర్లక్ష్యం చేస్తూ వారికి అందుబాటులో లేకుండా, ఫోన్లోను తప్పుడు సమాచారాన్ని అందిస్తూ వారిపై కమిషనర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కొత్తపల్లి అశోక్, గండమల్ల శ్రీను, తదితరులు ఉన్నారు.

# భోగ చిరంజీవి కి నెలకి సరిపడే మెడిసిన్ అందజేత




**– మెడిసిన్ ఇప్పించిన మానవత్వం చాటుకున్న కునూరు సాయి కుమార్ గౌడ్**

రామన్నపేట, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): మండలంలోని బోగారం గ్రామంలోని భోగ చిరంజీవి అనారోగ్యంతో బాధపడుతుండగా, ప్రముఖ వ్యాపారవేత్త, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూనూరు సాయికుమార్ గౌడ్ వారిని పరామర్శించి, వారికి నెల రోజులకు సరిపడే మెడిసిన్ (మందులు) వారి కుటుంబానికి అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్, మండల నాయకులు కూనూరు రాజు, కూనూరు బక్కులు, బివిన్ యాదవ్, ఎస్.కె మోహిన్, రాపోలు నాగరాజు, అంతటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# ఏఈఓ.నారాయణకు ఘన సన్మానం







రాజపేట, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): రాజపేట మండలంలో వ్యవసాయ శాఖలో ఏఈఓ గా చక్కటి విధులు నిర్వర్తించిన నారాయణ ప్రమోషన్ కోసం చదువుకునేందుకు సెలవుపై వెళుతుండగా శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు. రైతు వేదిక భవనంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటి లక్ష్మణ్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మాజీ సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎర్ర గోగుల జస్వంత్, రేగు సిద్ధులు, పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, కుమ్మరి లక్ష్మణ్, ఠాగూర్ స్వరణ్ పాల్ సింగ్, కృష్ణ, రాజపేట రైతు సమన్వయ సమితి సభ్యులు దాచేపల్లి శ్రీనివాసులు, కనకయ్య, రవి, తదితరులు ఉన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ జిల్లా సలహా కమిటీ సభ్యుడిగా దావులూరి అజయ్



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ జిల్లా సలహా కమిటీ సభ్యుడిగా రామన్నపేట కు చెందిన దావులూరి అజయ్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను సంబంధిత కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా దావనూరు అజయ్ మాట్లాడుతూ జిల్లాలో యువత అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహిస్తానని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో మృతిచెందిన వారి కుటుంబాలకు బియ్యం అందజేత



ములుగు, ఫిబ్రవరి 03 (తీన్మార్ న్యూస్): ఈనెల 26న జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ములుగులోని శివాలయం సమీపంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ షాక్ తో బోడ అంజిత్ కుమార్, ల్యాడ విజయ్ మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి 25 కిలోల బియ్యం చొప్పున 50 కిలోల బియ్యం అందించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం ప్రవీణ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బోడ రఘు, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోడ సతీష్, కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి పుల్లెరావు శ్రవణ్, కాంగ్రెస్ నాయకులు రాజు, రంజిత్, మేడిపల్లి శ్రీకాంత్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్, షీ టీం పై అవగాహన సదస్సు



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 3: స్థానిక ట్రినిటీ డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు సైబర్ క్రైమ్ మరియు షీ టీం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి సిఐ ఆర్ కృష్ణ ప్రస్తుతం బయోమెట్రిక్ ద్వారా జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించి విద్యార్థులను జాగృత పరిచారు. అదేవిధంగా ఎవరైనా విద్యార్థులు, ఇతరులచే ఇబ్బందులకు గురి కాబడుతున్న, వారు పెద్దపెల్లి షీ టీం ను సంప్రదించవచ్చని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతా యని తెలిపారు.

# యాదాద్రి కొండపైన పర్యటించిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం రోజు ఉదయం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలు పరిశీలించారు. కొండపైన భక్తులకు కావాల్సిన మౌలిక సౌకర్యాలల్లో ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిసి కొండపైన





పర్యటించి పలు విషయాలు తెలుసుకున్నారు. క్యూలైన్లో ఉన్న భక్తులతో మాట్లాడారు. ఈ పర్యటన లో గత ప్రభుత్వం యాదాద్రి దేవాలయ పునర్నిర్మాణ పనులు చేపట్టగా అవి ఒక ప్రణాళిక ప్రకారం లేవన్నారు. దీని ధ్వారా భక్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారని, ప్రధానంగా భక్తులు స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టాలి అంటే కొబ్బరికాయలు కొట్టే స్థలం లేదన్నారు. ఈ సందర్భంగా కొబ్బరి కాయలు కొట్టడానికి స్థలం ఏర్పాటు చేయాలని, మెట్ల దారిలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా షెడ్డు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా మూత్రశాలాల సంఖ్య పెంచి సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని, త్రాగు నీటి సమస్య పరిష్కారం చేయాలని, అదేవిధంగా భక్తులు నిద్రచేయడం కోసం డార్మెంట్ హాల్ కోసం స్థలం పరిశీలించారు. దీంతో పాటు పుష్కరిణిలో నీరు ఉండేలా చూడాలని తెలిపారు. ముఖ్యంగా శానిటేషన్ పనులు సరిగ్గా చేయాలని పరిశీలిన లో అధికారులును ఆదేశించారు.

# గంజాయి నిషేధంకై పోలీస్ యంత్రాంగం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి

- మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను అరికట్టాలి
- ఆకతాయిలా ఆగడాలపై ప్రత్యేక ధృష్ఠి పెట్టాలి
- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): జిల్లాలోని గంజాయి లాంటి మత్తు పదార్థాలు సేవిస్తున్న "ఆకతాయిల ఆగడాల" పై సమగ్రమైన విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఐద్వా (అఖిల భారత ప్రజతంత్రమహిళా సంఘం) ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా ఎస్పీ చంధనా దీప్తిని కలిసి జిల్లాలో రోజురోజుకు మితిమీరిపోతున్న గంజాయి ఆకతాయిల ఆగడాలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో గంజాయి, డ్రగ్స్ ప్రభావంకు యువత రోజు రోజుకు విపరీతంగా బానిసలు అవుతున్నారన్నారు. ఆకతాయిలు మత్తు పదార్థాల వ్యసనాలకు లోనై పార్కులను, రైల్వే స్టేషన్, పానగల్ చెరువు, బైపాస్ రోడ్డు, పట్టణ సరిహద్దు ప్రాంతాలలోని ప్రేమ జంటలను, యువ స్త్రీలను టార్గెట్ గా చేసుకొని మాటువేసి దాడులు చేస్తూ బెదిరిస్తూ డబ్బులు, స్త్రీల పై ఉన్న బంగారమే టార్గెట్ గా అఘాయిత్యా లకు పాల్పడుతున్నారన్నారు. తలొగ్గని అబ్బాయిల, అమ్మాయిల మొబైల్ పోన్ లు లాక్కొని,వీడియోలు తీస్తూ బలత్కారంతో సెక్సువల్ గా అనుభవిస్తున్నారని ఇంతటి దుర్మార్గాలకు ఒడిగడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నంద్యాల నరసింహారెడ్డి కాలనీలో నల్లగొండ టూ టౌన్ పోలీసులు ఆధీనంలోకి తీసుకున్న యువకులను పరిశీలిస్తే గంజాయి డ్రగ్స్ కు బానిసలై ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నారు అనేది స్పష్టం అవుతుందన్నారు.



గతంలోనూ నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం, గోపాలాయపల్లి వేణుగోపాలస్వామి గుట్ట పరిధిలో ఇలాంటి ఘటనలు జరిగాయన్నారు. జన సందర్శన తక్కువగా ఉన్న ప్రాంతాలను ఎంచుకొని ప్రేమ జంటలనే లక్ష్యంగా పెట్టుకొని ఈజీ మనీ కి అలవాటు పడి సైకో ల్లాగా తయారై ఎంతటి దారుణాలకైనా ఒడిగడుతున్నారన్నారు. ఇలాంటి ఘటనలకు ప్రధాన కారణం గంజాయి లాంటి మత్తు పదార్థాలేనని ఐద్వా భావిస్తుంది. మహిళలనే టార్గెట్ గా పెట్టుకొని వికృత చేష్టలకు పాల్పడుతున్న ఆకతాయిలపై కఠినమైన చట్టాలను నమోదు చేసి త్వరతగతిన శిక్ష పడేలా చొరవ చూపాలని జిల్లా ఎస్పీ ని కోరారు. నల్లగొండ జిల్లాలో గంజాయి నిషేధంపై స్పెషల్ డ్రైవ్ చేపట్టి గంజాయి లాంటి మత్తు పదార్థాల మూలాలను చేధించి మహిళల హక్కులను పరిరక్షించాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీని కలిసిన వారిలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మీ, ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణ, మేకల వరుణ, బొల్లెపల్లి మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# యువతను మరోసారి మోసం చేసిన మోడీ ప్రభుత్వం

రామన్నపేట, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ లక్షలాది భారతీయ యువకులను మోసం చేసేవిధంగా ఉందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. ఆర్థిక మంత్రి ప్రసంగం పొడవునా "ఉద్యోగాల సృష్టి" అనే పదాలు పదే పదే ప్రస్తావించిన, వాస్తవంగా ఎన్ని ఉద్యోగా అవకాశాలు కల్పించారో అస్పష్టంగానే ఉ ందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీలతో నిండిపోయా యాని, మంత్రి వాగ్దానాలు కేవలం ఎన్నికల ముందు వాక్చాతుర్యంలా కనిపిస్తున్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వం గతంలో ఇలాంటి నెరవేర్చని వాగ్దానాలను ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా మోసం చేసిందన్నారు. అదేవిధంగా
2023 గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 125 దేశాలలో భారతదేశానికి 111 ర్యాంక్ ఇచ్చారు. ఇది దేశానికి 'తీవ్రమైన' ఆకలి తీవ్రతను సూచిస్తుంది. ఇది గత సంవత్సరం ర్యాంక్ 107 (2022) నుండి పడిపోయింది.



అయితే నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ఆహారం గురించి ఆందోళనలు తొలగిపోయాయని పేర్కొనడం సరియైంది కాదని అన్నారు. బడ్జెట్ మొత్తం వాస్తవానికి దూరంగా ఉందన్నారు.

# నిరవధిక సమ్మె హెచ్చరికతో కంటితుడుపుగా ప్రోత్సాహక నగదు జమ

హిందూపురం: ప్రభుత్వం అందించాల్సిన ప్రోత్సాహక మొత్తం కోసం బైవోల్టిన్ పట్టు రైతులు, రీలర్లు సీఎం కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరిగారు. ఎంతమొత్తుకున్నా.. ప్రభుత్వం తాత్సారం చేస్తూ వచ్చింది. దీంతో విసిగిపోయిన రైతులు, రీలర్లు ప్రోత్సాహక బకాయి మొత్తం చెల్లిం చేంత వరకు ఆందోళన చేపట్టాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని అన్ని పట్టుగూళ్ల మార్కెట్లు మూసివేసి నిరవధిక బంద్ చేపడతామని ప్రకటించారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వం నిరవధిక బంద్‌ను నీరుగార్చేందుకు రైతులకు రెండు పంటలకు, రీలర్లకు 8 నెలల ప్రోత్సాహక మొత్తాన్నిఖాతాల్లో జమ చేసి చేతులు దులుపుకొంది. దీనిపై రైతులు, రీలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు అందించాల్సిన మొత్తం రూ.లక్షల్లో బకాయి ఉంటే కంటి తుడుపుగా రూ.5 వేలు, రూ.8 వేలు ఖాతాలో జమచేశారని, ఈ మొత్తం ఎప్పటి నుంచి ఎప్పటివరకు ఎంత మంది రైతులు, రీలర్లకు అందించారు అనే వివరాలు తెలపాలని అధికారులను కోరితే వారి నుంచి స్పష్టమైన సమాధానం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు చెల్లించాల్సిన ప్రోత్సాహక, మల్బరీ మొక్కలు, షెడ్లకు సంబంధించి మొత్తం బకాయి చెల్లించేంత వరకు చేపడతామని ప్రకటించిన నిరవధిక బంద్ కొనసాగుతుందని తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక పట్టుగూళ్ల మార్కెట్ ఆవరణలో జరిగిన రైతులు, రీలర్ల సమావేశంలో సంఘం నాయకులు తీర్మానం చేశారు. బైవోల్టిన్ పట్టుగూళ్లు పండించే రైతులకు ప్రోత్సాహకంగా కిలో గూళ్లకు రూ.50, రీలర్లకు కిలో సిల్క్‌పై రూ.130, చరకా సిల్క్‌కు రూ.30 చొప్పున ప్రోత్సాహక మొత్తాన్ని తెదేపా ప్రభుత్వం అందిస్తూ వచ్చింది. మార్కెట్లో ధరలు హెచ్చు తగ్గులున్నా ఈ ప్రోత్సాహంతో వీరికి ఎంతో ఊరట కలిగేది. 2019 నుంచి రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు (రెండు దఫాలు అడపాదడపా మినహా) ఎలాంటి మొత్తం అందించలేదు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 వేలమంది బైవోల్టిన్ పట్టు రైతులకు 2019 నుంచి ఇప్పటి వరకు రూ.66 కోట్లు, దాదాపు వెయ్యిమంది రీలర్లకు 2019 నుంచి రూ.6 కోట్లు అందించాలి. దీనికి వీరు దాదాపు నాలుగేళ్ల నుంచి పలువిధాలుగా మొరపెట్టుకొన్నా ప్రభుత్వంలో నిన్నటి వరకు ఎలాంటి స్పందన లేదు. నిన్నటి వరకు మంజూరు చేస్తామంటూ కాల యాపన చేస్తూ వచ్చిన ప్రభుత్వం హఠాత్తుగా శుక్రవారం రాత్రి అతి తక్కువ మొత్తం బకాయి ఉన్న రైతులకు రెండు పంటలకు సంబంధించి, రీలర్లకు 8 మాసాల మొత్తం వారి ఖాతాలో జమచేసింది. ఈ మొత్తం ఎప్పటిది అనే విషయాన్ని అధికారులు బహిర్గతం చేయలేకపోతున్నారు. దీనిపై పట్టుపరిశ్రమ సహాయ సంచాలకుడు సురేశ్‌కుమార్‌ని సంప్రదించగా దీనికి సంబంధించి పూర్తి వివరాలు సెలవుల తర్వాత తెలియజేస్తామని తెలిపారు.

# పొజిషన్ సర్టిఫికెట్లు అందజేసిన బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): యాదగిరిగుట్ట టెంపుల్ అభివృద్ధిలో షాపులు కోల్పోయిన బాధితులకు మరోచోట షాపులు నిర్మించి పొజిషన్ సర్టిఫికెట్లు శనివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, ఆర్డీవో అమరేందర్, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, కౌన్సిలర్లు, ఆఫీసర్లు పాల్గొన్నారు.

# హెచ్పిసిఎల్ అధ్వర్యంలో స్వచ్ భారత్



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): హెచ్పిసిఎల్ వారి ఆధ్వర్యంలో శనివారం భువనగిరి పట్టణంలోని ఖిలాపైన స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ స్వచత శుభ్రత కార్యక్రమం హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సికింద్రాబాద్ టెర్మినల్ ఘట్కేసర్ వారి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి కోట యందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా హెచ్పిసిఎల్ సిబ్బంది పాల్గొని చెత మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరవేసి భువనగిరి మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ కు పంపించడం అనంతరం చెత్తకుండీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్పిసిఎల్ డీజిఎం ఇన్స్టాలేషను పురాణం ప్రకాష్, చీఫ్ మేనేజర్స్ రాజేశ్వర్ ముషం, షేక్ అల్తాఫ్ మరియు డైరెక్టర్ ఆర్కియాలజీ అండ్ మ్యూజియం, హెచ్పిసిఎల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన సుబ్బురు మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. పిఏసిఎస్ చందుపట్ల సంఘము సభ్యుడైనందున వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు రూ.30,000/- రూపాయలను సంఘం సభ్యుల డివిడెండ్ నిధి నుండి అధ్యక్షులు మందడి లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి చేత ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఏలిమినేటి మల్లా రెడ్డి, డైరెక్టర్లు బల్గూరి మధు సూధన్ రెడ్డి, సుబ్బురు మహేందర్, మరియు సంఘ సిబ్బంది సీఈఓ దంతూరి నర్సింహ్మా, నల్లమాస రాములు, గాజరాజు సత్తయ్య, సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.కె.అద్వానీకి భారతరత్న ప్రకటించడం హర్షనీయం

**– బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్**



రాజాపేట, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): మాజీ ఉప ప్రధాని, బిజెపి వ్యవస్థాపక సభ్యులు ఎల్. కె.అద్వానీకి భారతరత్న ప్రకటించడం ఎంతో హర్షనీయమైన విషయమని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. శనివారం రాజాపేట లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా జీవితంలో పారదర్శకత, జవాబుదారీతనం, రాజకీయ విలువలకు కట్టుబడి దశాబ్దాలుగా దేశ పౌరసత్వ సంస్కృతికి బాధ్యతలతో నిర్వర్తించిన కృషివలుడు ఎల్. కె అద్వానీ అన్నారు. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడడంలో కోట్ల కోట్లమంది భారత ప్రజలలో తాను కూడా ఒకడిని కావడం తనకెంతో గర్వంగా ఉందని దేశానికి ఆయన చేసిన సేవల గురించి అశోక్ గౌడ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# కూనూరు గ్రామంలో యూనిటీ ఎంబీఏ విద్యార్థుల సర్వే









భువనగిరి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03(తీన్మార్ న్యూస్): భువనగిరి మండలంలోని స్థానిక రాయగిరి శివారులో గల యూనిటీ ఎంబీఏ విద్యార్థులు శనివారం రోజున వారి విద్యలో భాగంగా కూనూరు గ్రామంలో వినియోగదారుల ప్రవర్తన పరిజ్ఞానము వారి నడవడిక గురించి సర్వేలో ప్రశ్నాపత్నం ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ ఏ.ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ పి.గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్మెస్ సరిత, ఏ.శ్రీనివాస్, ఏవో సునీత, హెచ్ఓడి సురేష్, అధ్యాపకులు రాధా, సంపత్, భరత్, నికిత, నరేందర్, ఉమా, విద్యార్థులు, పాల్గొన్నారు.

## అధ్వానంగా రహదారులు

# పట్టింపులేని పాలకులు



సూళ్లూరుపేట: ప్రభుత్వాలు మారుతున్నాయి. నేతలు, అధికారులు వస్తున్నారు.. వెళ్తున్నారు. అయినా పులికాట్ తీర ప్రాంతవాసుల రహదారుల మాత్రం బాగుపడటం లేదు. మిగ్‌జాం తుపానుతో పులికాట్ తీర ప్రాంత రోడ్లు మరింత అధ్వానంగా మారాయి. బస్సులు సైతం గ్రామాలకు వెళ్లక ప్రజా రవాణాకు తీర ప్రాంత వాసులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాల పరిధిలో పులికాట్ తీర ప్రాంత పరిధిలో పలు గ్రామాలకు ర.భ.శాఖ రోడ్లు ఉన్నాయి. వీటి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తరచూ వివిధ పద్దుల కింద నిధులు మంజూరు చేస్తున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో నిధులు వెనక్కు వెళ్తున్నాయి. క్షేత్రస్థాయిలో జరిగే లోటుపాట్లను గుర్తించి, వాటిపై సమీక్షలు జరిపి, ప్రభుత్వంలో ఉన్నతస్థాయికి తీసుకెళ్లి, సమస్యను పరిష్కారించాల్సిన ప్రజాప్రతినిధులు సైతం ఈ విషయంలో చొరవ చూపడం లేదు. పులికాట్ తీరంలో రోడ్డు ఏర్పాటుకు జాతీయ వన్యప్రాణి సంరక్షణ బోర్డు అనుమతులు తీసుకోవాలి. పలుచోట్ల అనుమతుల్లేక పనులు జరగలేదు. దీనిపై వివిధ రాష్ట్రాల నుంచి వినతులు వెళ్లాయి. స్పందించిన కేంద్రం 2016లో వెసులుబాటు ఇచ్చింది. రహదారుల నిర్మాణానికి డిజిటల్ సర్వే చేశాక పనులు చేసుకోవచ్చని ఉత్తర్వులిచ్చింది. దాంతో పులికాట్ తీరంలో రోడ్ల నిర్మాణానికి ర.భ.శాఖ అధికారులు పూనుకుని, డిజిటల్ సర్వే చేపట్టినా పనుల్లో కదలిక లేదు. వన్యప్రాణి విభాగం అడ్డంకితో ర.భ.శాఖ చెందిన 9 చోట్ల 55 కి.మీలు పనులు జరగలేదు. సూళ్లూరుపేట మండలంలోని కొరిడి-పేర్నాడు రోడ్డు ఏర్పాటుకుగాను 16.87 హెక్టార్లకుగాను స్థానిక తహసీల్దార్ 30 ఎకరాలు ఎంపిక చేసి, కలెక్టరేట్‌కు ప్రతిపాదనలు పంపారు. అయినా నేటికీ కార్యరూపం దాల్చలేదు. తుపాను నేపథ్యంలో కొరిడి-పేర్నాడు రోడ్డు దెబ్బతింది. ఈ మార్గంలో 35 రోజులుగా బస్సులు వెళ్లడం లేదు. నిధులు లేవని ర.భ.శాఖ ఇంజినీర్లు ముందుకు కదల్లేదు. కనీసం కలెక్టర్ అయినా విచక్షణాధికారంతో పేర్నాడు రోడ్డుకు కొంతమేర నిధులిచ్చి, బాగుచేస్తే.. 18 గ్రామాలకు ప్రజా రవాణా అందుబాటులోకి వస్తుంది. అటవీశాఖ భూముల్లో రోడ్డు వేయాలంటే ప్రత్యామ్నాయంగా స్థలాలను చూపి, సంబంధిత శాఖకు అప్పగించాలి. కిలోమీటరు రహదారిని 20 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తే రెండు హెక్టార్ల ప్రత్యామ్నాయ భూమి చూపాలి. కిలోమీటరు రోడ్డు 15 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తే.. 1.5 హెక్టార్ల భూమి అప్పగించాలి. సూళ్లూరుపేట, గూడూరు నియోజక వర్గాల్లో 90 కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి 180 హెక్టార్లు భూములు కేటాయించాల్సి ఉంది. ఇప్పటికీ పలుచోట్ల రెవెన్యూ అధికారులు అటవీశాఖకు ప్రత్యామ్నాయంగా భూములు చూపలేదు.

# డిజిటల్ మీటర్ మాకొద్దు

వేమూరు:వేమూరులోని లక్ష్మీగణపతి బియ్యం మిల్లులో గత నెల 27న (కె.వి.ఎ.హెచ్) డిజిటల్ మీటరు అమర్చారు. ఈనెల 4న మీటరు రీడింగ్ తీస్తే 10,167యూనిట్లు వినియోగించినట్లు చూపుతూ రూ.91వేలు బిల్లు వచ్చింది. వాస్తవానికి డిజటల్ మీటరు అమర్చక ముందు రూ. 40 వేల నుంచి రూ. 45వేలు బిల్లు వచ్చేది. అయిదు రోజుల వాడకానికే బిల్లు రెట్టింపు కావడంతో సంబంధిత బియ్యం మిల్లు యజమాని బెంబేలెత్తిపోతున్నారు. ఇదే పరిస్థితి మరికొందరు ఎదుర్కొంటున్నారు. వేమూరు ఉప కేంద్రం పరిధిలోని మూడు బియ్యం మిల్లులకు విద్యుత్తు శాఖ ఆదేశాల ప్రకారం నెల రోజుల క్రితం డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేశారు. ఆ మిల్లులకు గతంలో కె.డబ్ల్యు.హెచ్ మీటర్లు ఉండేవి. మిల్లుల విద్యుత్తు వాడకం లోడును బట్టి కెపాసిటర్లు ఉన్నాయి. దీంతో విద్యుత్తు వాడకాన్ని బట్టి కాస్త అటు ఇటుగా బిల్లులు వచ్చేవి.

వాస్తవానికి ఆయా మిల్లుల వద్ద కె.డబ్ల్యు.హెచ్ మీటర్లతో పాటు, ఇటీవల అమర్చిన కె.వి.ఎ.హెచ్. డిజిటల్ మీటర్లు ఉన్నాయి. అయితే ప్రతి మిల్లుకు ప్రత్యేకంగా విద్యుత్తు నియంత్రిక ఉంది. మిల్లు నడవకపోయినా నియంత్రిక తీసుకునే సరఫరాను బట్టి మీటర్‌లో రీడింగ్ నమోదవుతుంది. లక్ష్మీగణపతి బియ్యం మిల్లు గత నెల 31న, ఈ నెల 1న పనిచేయలేదు. నియంత్రిక తీసుకున్న కరెంటు వాడకానికి కె.డబ్ల్యు.హెచ్ మీటరు 20 యూనిట్లు చూపిస్తే, ఇటీవల ఏర్పాటు చేసిన కె.వి.ఎ.హెచ్. మీటర్లు 180 యూనిట్లు వాడినట్లు చూపిందని మిల్లు యజమాని చెబుతున్నారు. ఇటీవల బిగించిన కె.వి.ఎ.హెచ్. మీటర్లకు ఆటోమేటిక్ కెపాసిటర్లు






పెట్టుకోవాలని విద్యుత్తు శాఖ అధికారులు చెబుతున్నారు. అలా చేస్తే సరఫరా, వాడకానికి తగ్గట్టు బిల్లు వస్తుందని చెబుతున్నారు. అవి ఏర్పాటు చేయాలంటే రూ.1.5లక్షల వ్యయం అవుతుంది. ప్రస్తుతం ఉన్న కెపాసిటర్లతో విద్యుత్తు వాడుకుంటే బిల్లులో బాగా తేడా వస్తుంది. గతంలో ఉన్న మీటర్లను అలాగే ఉంచితే మిల్లర్లకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. అధికారులు ఈ దిశగా ఆలోచించాలి. పెద్ద మిల్లులకు, పరిశ్రమలకు కె.వి.ఎ.హెచ్ మీటర్లు పెట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ ప్రకారం మీటర్లు ఏర్పాటు చేశాం. అయితే మిల్లర్లు విద్యుత్తు వాడుకునేటప్పుడు కెపాసిటర్ల నిర్వహణపై అవగాహన పెంచుకోవాలి. అంటే మిల్లు పనిచేసే సమయంలో ఆయా మోటర్లకు ఎంత లోడు సరఫరా అవసరమో దానికి తగ్గట్లు కెపాసిటర్లను సరిచూసుకోవాలి.

# అధికారంలోకొచ్చాక సుజలస్రవంతి పూర్తి చేస్తాం

### - మాజీ మంత్రి అయ్యన్న

కశింకోట, :తెదేపా అధికారంలోకి రాగానే సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తిచేస్తామని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ హామీ ఇచ్చారు. తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు తీర్థం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైకాపా ప్రభుత్వ చీకటి జీఓలను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ తన కుమారునికి ఎంపీ సీటు కేటాయించాలని చంద్రబాబునాయుడుకు దరఖాస్తు చేసుకున్నామని చెప్పారు. సీటు కేటాయిస్తే ప్రజలు తనను ఎలా ఆదరించారో, అలాగే తన కుమారుడిని ఆదరించాలని కోరారు. ఇప్పటివరకు ముఖ్యమంత్రి జగన్ భూములు, ఇసుక, గ్రావెల్ దందాలతో దోచుకొనేవారని, ఇప్పుడు ఏకంగా ప్రజల ఓట్లను దోచుకుంటున్న గజదొంగ అని విమర్శించారు తెదేపా కార్యకర్తలకు అండగా ఉంటామని.. అక్రమ కేసులు పెట్టిన పోలీసులను, వైకాపా నాయకులను వదిలి పెట్టమని హెచ్చరించారు. 'ఆడుదాం ఆంధ్రా' పేరుతో రూ. 120 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. అనంతరం తెదేపా శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన ప్రారంభించారు.

# ధర జిగేలు... దిగుబడి కుదేలు..



అమరావతి:వరి కోతలు జరిగే సమయంలో సాధారణంగా బస్తా ధాన్యం (76కిలోలు) రూ.1000 మొదలుకుని రూ.1300 దాకా పలికేది. ఈ ఏడాది మాత్రం బస్తా రూ.1500 నుంచి రూ.1800 వరకు లభిస్తోంది. అయినా సాగు లాభదాయకంగా లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం ధరలు బాగున్నప్పటికీ సాగు ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఈ ధరలు పెద్దగా గిట్టుబాటు కావని రైతులు వాపోతున్నారు. తుపాను కారణంగా ఎకరాకు 10 బస్తాలు నష్టపోయినందున కనీసం బస్తా ధర రూ.2500 పలికితేనే కొంత ఊరట కలుగుతుందని వారు చెబుతున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో ఖరీఫ్ సీజన్‌లో సాగు నీటి లభ్యత తగ్గినా రైతులు అష్టకష్టాలు పడి మురుగు కాల్వల్లో నీటిని తోడి పంట కాపాడుకున్నారు. ఈసారి చీడపీడలు తక్కువగా ఉండడంతో పంట ఏపుగా పెరిగింది. దిగుబడులు బాగుంటాయని ఆశిస్తున్న తరుణంలో కోత కోసే దశలో వచ్చిన మిగ్‌జాం తుపాను నిండా ముంచింది. సాగు నీటి తడులు అందించడానికి రైతులు కిలోమీటర్ల కొద్దీ ట్యూబులు పరిచి రూ.వేలు వెచ్చించారు. ఈ క్రమంలో పెట్టుబడులు పెరిగాయి. మిగ్‌జాం తుపానుకు వరద నీటిలో ముంపునకు గురైన పంట నూర్పిళ్లు ఇప్పుడిప్పుడే పూర్తవుతున్నాయి. అంతకుముందు ఎకరా కోత కోయడానికి యంత్రానికి 2గంటల్లోపు సమయం పడుతుండగా ఇప్పుడు 3 నుంచి మూడున్నర గంటలు పడుతోంది. గంటకు యంత్రానికి రూ.2800 అద్దె చెల్లిస్తున్నారు. ఈ రూపంలో ఖర్చు పెరిగింది. మరోవైపు ఎకరాకు తుపాను వల్ల 6 నుంచి 10 బస్తాల వరకు దిగుబడులు తగ్గుతున్నాయి. యంత్రం పొలంలోకి దిగిన వెంటనే ధాన్యం రాలిపోతోంది. చేతికి వస్తున్న ధాన్యం కూడా నాణ్యత లేకపోవడంతో డిమాండ్ ఉన్నా ఆశించిన ధర లభించడం లేదు. నాణ్యత లేనందున రైతులు కూడా ధర వద్ద గట్టిగా నిలబడలేని దుస్థితి. ఒకవైపు కోత ఖర్చు రూ.5వేల వరకు అదనంగా పెరగ్గా దిగుబడులు తగ్గి రూ.15వేల వరకు ఎకరాకు నష్టపోతున్నారు. మొత్తంగా ఎకరాకు రూ.20వేల ఆదాయాన్ని కోల్పోతున్నారు. దీంతో సొంత రైతులకు పెట్టుబడులు వస్తుండగా కౌలు రైతులకు నష్టాలు మిగులుతున్నాయి. సాధారణంగా పాత ధాన్యం నిల్వలు కొత్త పంట వచ్చిన తర్వాత కొంతకాలం వరకు ఉండడం పరిపాటి. ఈ ఏడాది పాతనిల్వలు పూర్తిగా వినియోగమయ్యాయి. ఈ పరిణామం కొత్త పంటకు గిరాకీ సృష్టించింది. ఫలితంగా డిసెంబరు మాసంలో మొదలైన కొత్త ధాన్యానికి మెరుగైన ధర లభించింది. ఏటా యంత్రాలతో కోసిన వెంటనే కొత్త ధాన్యానికి రూ.1200-1300 ధర వచ్చేది. ఈ ఏడాది మాత్రం రూ.1800 వరకు వచ్చింది. నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజీ ఆయకట్టు పరిధిలోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నల్గొండ జిల్లాల్లో వరి సాగు నిలిచిపోవడం దీనికి కారణం.మిగ్‌జాం తుపానుకు చాలాచోట్ల వరి పంట నష్టపోయి ధాన్యం దిగుబడులు పడిపోవడంతో ధాన్యానికి కొరత ఏర్పడవచ్చన్న అంచనాలు మార్కెట్‌ను పెరిగేలా చేశాయి. సాగునీటి కొరతతో ఖరీఫ్ సీజన్‌లో సాగు విస్తీర్ణం తగ్గడం, రబీ సీజన్‌లోనూ అదే పరిస్థితి కొనసాగడం ధరలు ప్రియం కావడానికి కారణమవుతున్నాయి. గుంటూరు జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో సాగయ్యే బీపీటీ-5204 రకానికి గరిష్ఠ ధరలు పలుకుతున్నాయి.

# మాటే మిగిలింది.. దమ్మిడీ ఇవ్వలేదు..!



పాలకొల్లు,: పాలకొల్లులోని నివాసాలు, దుకాణాల నుంచి వెలువడే మురుగునీరంతా దమ్మయ్యపర్తి డ్రెయిన్ ద్వారా పట్టణం వెలుపలకు ప్రవహించి వరిధనం రోడ్డులోని లోవ డ్రెయిన్‌లో కలుస్తోంది. దీన్ని నాలుగున్నరేళ్లలో పట్టించుకున్న నాథుడు లేడు. వర్షాకాలం నీరు లాగక పట్టణం తరచూ మునుగుతుందంటే ఇదే కారణం. గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు రూ.8 కోట్ల వరకు నిధులు మంజూరు చేయించి 2018లో పనులు చేపట్టినా తర్వాత ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయి నిధులు వెనక్కిపోయాయి. నిండా ఆక్రమణలే.. డ్రెయిన్‌లో పూడిక, మురుగు ఎంత నిండుగా ఉందో ఆక్రమణలు అంతకంటే ఎక్కువగా కనిపిస్తున్నాయి. పట్టణం మధ్యలో నుంచి బ్రాడీపేట మీదుగా ప్రవహించే ఈ డ్రెయిన్ ఎడాపెడా ఆక్రమణలకు గురైంది. 90 శాతం వరకు పూడిపోయింది. ఆక్రమణలు తొలగించి పూడికతీత పనులు చేపట్టడం, వ్యర్థాలు చేరకుండా చర్యలు తీసుకోవడం ద్వారా డ్రెయిన్ సవ్యంగా పని చేస్తుందని అధికారులు చెబుతున్నారు. ఆ దిశగా రాబోయే పాలకులు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనిపై జలవనరుల శాఖ ఏఈ శ్రీనివాస్ స్పందిస్తూ దమ్మయ్యపర్తి పనులు పూర్తిస్థాయిలో చేయాలంటే రూ.12 కోట్లు అవసరమన్నారు. పురపాలక శాఖకు అప్పగించాలన్నా సంబంధిత అధికారులు కనీసం దృష్టి సారించలేదని తెలిపారు.

# యథేచ్ఛగా మట్టి, ఇసుక తవ్వకాలు



పెనుగొండ:గోదావరి పరీవాహక ప్రాంతం అక్రమార్కుల చేతిలో బక్కచిక్కుతోంది. అధికారం అండగా కొందరు సహజ వనరుల్ని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అడ్డుకోవాల్సిన యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. పెనుగొండ మండలంలో గోదావరి ఏటిగట్టుకు చేర్చి ఉన్న మట్టిని తరలించడం, ఇసుక ర్యాంపునకు అనుమతులు రాకుండానే బాటలు వేయడం స్థానికంగా చర్చకు దారితీసింది. అధికార పార్టీ నేతలు చేస్తున్న ఈ అక్రమాలను చూసి పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. వశిష్ఠ గోదావరి ప్రాంతంలోని సిద్ధాంతం అయ్యప్ప గుడి సమీపంలో ఏటిగట్టు పక్కన బొండు మట్టిని రాత్రి సమయాల్లో 10 మీటర్ల లోతు వరకు తవ్వుతున్నారు. ఇటుక బట్టీలు, ప్రైవేటు లేఅవుట్లకు, డిమాండ్‌ను బట్టి పొరుగు జిల్లాలకూ తరలిస్తున్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల కనుసన్నల్లో ఇదంతా సాగుతోంది. ఈ తవ్వకాల కారణంగా వరదల సమయంలో గట్టు బలహీనపడే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోక పోవడం విమర్శలకు తావిస్తోంది. అనుమతులు లేకుండా బాటలు.. నడిపూడి ఇసుక ర్యాంపునకు అనుమతులు రాకుండానే బాటలు వేయడం చర్చనీయాంశంగా మారింది. నెల రోజుల కిందట అనుమతులు లేకుండా వారం రోజుల పాటు తవ్వకాలు సాగించారు. అప్పట్లో అక్రమంగా బాటలు వేసి జేపీ కంపెనీ బిల్లులతో స్థానిక ప్రజాప్రతినిధులే ఇసుక దోపిడీకి తెర లేపినట్లు ప్రచారం సాగింది. ఇందులో సుమారు రూ.1.50 కోట్ల వరకు సొమ్ము చేసుకున్నట్లు అంచనా. దీనిపై 'ఈనాడు' కథనాలు ప్రచురించడంతో ఉన్నతాధికారులు స్పందించారు. నరసాపురం ఆర్డీవో అంబరీష్ క్షేత్రస్థాయిలో పరిశీలించి తవ్వకాలను నిలుపుదల చేయించారు. అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారినుంచి సొమ్ము రాబడతామని వెల్లడించినా.. ఆదిశగా ఎటువంటి చర్యలు తీసుకోలేదనే విమర్శ వినిపిస్తోంది. అనుమతులు లేవు.. 'నది పరీవాహక ప్రాంతాల్లో మట్టి, ఇసుక తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవు. మట్టి తవ్వకాలు చేస్తున్న విషయం మా దృష్టికి రాలేదు. ఇసుక ర్యాంపు వద్ద బాటలు వేస్తున్నట్లు సమాచారం లేదు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం' అని పెనుగొండ తహసీల్దారు గురుమూర్తిరెడ్డి తెలిపారు.

# పల్లెల్లో అంతర్జాల సేవలకు మంగళం



పెద్దపల్లి:పల్లెల్లో అంతర్జాల సేవలు విస్తరించేందుకు గత ప్రభుత్వం చేపట్టిన టీ ఫైబర్ విధానం అస్తవ్యస్తంగా మారింది. మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా కేబుళ్లను అనుసంధానించారు. ఇంటింటికీ నెట్ కనెక్షన్ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ కార్యాలయాలకు కనెక్షన్ ఇచ్చేందుకు పంచాయతీ భవనాలపై సౌర విద్యుత్తు ఫలకాలు, ఇతర యంత్రాలను సమకూర్చారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రెండేళ్లుగా పరికరాలు వృథాగా దర్శనమిస్తున్నాయి. కొత్త ప్రభుత్వం దృష్టి సారిస్తే పల్లెలకు ఇంటర్నెట్ సౌకర్యం సులభతరం కానుంది. జిల్లాలోని 266 గ్రామపంచాయతీల్లో మిషన్ భగీరథ పథకంలో 1034.01 కి.మీ ప్రధాన, 2045.35 కి.మీ పొడవునా నిర్మించిన అంతర్గత పైపులైన్‌లో నెట్ తీగలను అనుసంధానించారు. ముందుగా ప్రభుత్వ కార్యాలయాల్లో కనెక్షన్ ఇచ్చారు. సాంకేతిక సమస్యతో సేవలు వినియోగించడం లేదు. ప్రత్యామ్నాయంగా ఇతర కనెక్షన్ తీసుకుంటున్నారు. పైపులైన్లు పగుళ్లు ఏర్పడి కేబుళ్లు దెబ్బతింటున్నాయి. చాలా ఊళ్లకు ఇంటర్నెట్ కేబుళ్లు పూర్తి స్థాయిలో లేవు. ఇరుకుగా ఉన్న పంచాయతీల్లోని పరికరాలు సిబ్బంది విధుల నిర్వహణకు ఆటంకం కలిగిస్తున్నాయి. జిల్లా స్థాయిలో పర్యవేక్షణ కొరవడింది. దెబ్బతిన్న కేబుళ్ల మరమ్మతు మరిచిపోతున్నారు. సౌర విద్యుత్తు ఫలకలు, ఇతర యంత్రాలపై నిర్వహణపై పంచాయతీలకు సరైన సమాచారం లేక పట్టించుకోవడం లేదు. ప్రయోగాత్మక సేవల్లో లోపాలు తలెత్తడంపై ఉన్నతాధికారులు దృష్టిసారించడం లేదు. టీ ఫైబర్ సేవల పర్యవేక్షణపై ప్రభుత్వ శాఖలకు

ఎలాంటి బాధ్యత లేకపోవడంతో సమస్యగా మారింది. కొత్త ప్రభుత్వం దృష్టి సారిస్తే పల్లెలకు ఇంటర్నెట్ సౌకర్యం సులభతరం కానుంది. జిల్లాలోని 266 గ్రామపంచాయతీల్లో మిషన్ భగీరథ పథకంలో 1034.01 కి.మీ ప్రధాన, 2045.35 కి.మీ పొడవునా నిర్మించిన అంతర్గత పైపులైన్‌లో నెట్ తీగలను అనుసంధానించారు. ముందుగా ప్రభుత్వ కార్యాలయాల్లో కనెక్షన్ ఇచ్చారు. సాంకేతిక సమస్యతో సేవలు వినియోగించడం లేదు. ప్రత్యామ్నాయంగా ఇతర కనెక్షన్ తీసుకుంటున్నారు.పల్లెల్లో అసంపూర్తిగా వదిలేసిన పైపులైన్ తీగలు సరి చేయడంలో నిర్లక్ష్యం నెలకొంది. అంతర్జాల సేవల నిర్వహణపై సమీక్షించడంలేదు. చాలా చోట్ల భగీరథ పైపులైన్లలో అనుసంధానించిన కేబుళ్ల ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది.

# గ్యారంటీ మాటేమిటి?

## రేషన్ కార్డుల్లేని 30 శాతం కుటుంబాల్లో ఆందోళన



పాల్వంచ:ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు రేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకుంటుంది. దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాలకు పథకాలు వర్తిస్తాయి. కానీ, అర్హులై ఉండీ రేషన్‌కార్డుల్లేని వారు కొత్త ప్రభుత్వం అమలు చేసే 'అభయహస్తం' ఆరు గ్యారంటీలు వర్తించవేమోనని ఆందోళన చెందుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లాలో 21 మండలాలున్నాయి. కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం మహాలక్ష్మీ, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం, చేయూత, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను ప్రకటించింది. వాటిని దశల వారీగా అమలుపరిచేందుకు కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా 'ప్రజాపాలన' గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్ చేస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇప్పటివరకు కార్డుల్లేని వారు తమ పేర్లు అర్హుల జాబితాలో ఉంటాయో? లేదా తీసేస్తారేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో మొత్తం రేషన్ కార్డులు 2,93,323 ఉన్నాయి. వీటిల్లో తెలుపు కార్డులు 2,74,519, అన్నపూర్ణ 18,801, అంత్యోదయ పథకం లబ్ధిదారులు ముగ్గురు ఉన్నారు. వీటిల్లో ఏ కార్డులేని కుటుంబాలు జిల్లాలో సుమారు 30 శాతం ఉంటాయని అంచనా. కొత్తగా 25,557 దరఖాస్తులు.. పదేళ్లలో పేదలు కొత్త రేషన్‌కార్డులు కోరుతూ ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణి కార్యక్రమాల్లో మొరపెట్టుకున్నారు. కానీ కొత్తకార్డులు ఇవ్వలేదు. కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ అర్హులందరికీ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించింది. ఈలోపే గ్యారంటీల అమలుకు దరఖాస్తులు స్వీకరిస్తోంది. దరఖాస్తులకు రేషన్ కార్డు నకలు తప్పనిసరి అనే నిబంధన అయోమయంలో పడేస్తోంది. 'ప్రజాపాలన' దరఖాస్తుల పరిశీలన అనంతరం వెంటనే ప్రభుత్వం గ్యారంటీల అమలుకు పచ్చజెండా ఊపితే తమ పరిస్థితి ఏమిటనే సందిగ్ధంలో కార్డులేని వారున్నారు. జిల్లాలో కొత్త కార్డులు కోరుతూ 25,557 మంది దరఖాస్తులందాయి. వీటిలో నిబంధనలకు విరుద్ధంగా 6,183 ఉన్నట్లు తేలింది. 'ప్రభుత్వ ఆదేశాలతో పథకాల దరఖాస్తులు మాత్రమే స్వీకరిస్తున్నాం. కొత్త రేషన్ కార్డులు ఇచ్చాకే లబ్ధిదారుల ఎంపిక జరిగే అవకాశం ఉంది' అని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.

# బినామీ రేషన్ డీలర్లకు చెక్




మంచిర్యాల : బినామీ రేషన్ డీలర్లకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర సర్కారు కసరత్తు మొదలు పెట్టింది. ఈ అంశంపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులకు ఇటీవల సర్క్యులర్ జారీ చేశారు. ఈ నెల 20వ తేదీలోగా రేషన్ దుకాణాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని, ఈ నెలాఖరులోగా తుది నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని 423 దుకాణాల్లో అధికారులు తనిఖీ చేపట్టనున్నారు. దుకాణం బోర్డుపై పేరున్న వ్యక్తే నడిపిస్తున్నాడా.. లేక వేరే వ్యక్తికి అప్పగించారా.. డీలర్ మృతి చెందిన చోట ఆయన కుటుంబ సభ్యులు కాకుండా వేరేవారెవరైనా నడిపిస్తున్నారా.. అన్న అంశాలపై సర్వే చేయనున్నారు. కొందరు రేషన్ డీలర్లు ఇతర పనులు చేసుకుంటుండగా, మరికొందరు పట్టణ ప్రాంతాల్లో ఉంటూ వ్యాపారాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. మరోవైపు మహిళలకు ఉపాధి మార్గం చూపించాలనే ఉద్దేశంతో జిల్లాలో అనేక మందికి డీలర్ షాపులు మంజూరు చేశారు. ఎవరికి కేటాయించారో వారే దుకాణంలో ఉంటూ నిత్యావసరాలు ప్రజలకు విక్రయించాల్సి ఉండగా, ఎక్కడా మహిళా డీలర్లు షాపుల్లో ఉంటున్న దాఖలాలు లేవు. అనేక గ్రామాల్లో యువతుల పేర్లపై రేషన్ దుకాణాలు తీసుకున్నారు. వారు వివాహాలు చేసుకొని వెళ్లిపోవడంతో ఆయా దుకాణాలను ఇతరులకు అప్పగించారు. అధికారులు నేరుగా రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి చూడడమేగాకుండా ప్రతి నెలా రేషన్ ఎవరు పోస్తున్నారు. ఎవరు నడిపిస్తున్నారు.. ఈ-పాస్ యంత్రాల్లో ఎంత మంది వేలిముద్రలు మారాయి.. ఎవరి ఖాతాల్లోకి కమీషన్ డబ్బులు వెళు తున్నాయి.. అనే అంశాలను పక్కాగా పరిశీలిస్తేనే బినామీలు ఎవరనేది తెలిసే అవకాశముంది. చౌకధరల దుకాణాల్లో రేషన్ పోసేందుకు డీలర్లతో పాటు వారి కుటుంబంలో మరో ఇద్దరికి మాత్రమే ఈ - పాస్ మిషన్‌లో తంబ్ వేసే అవకాశం కల్పించారు. ఒకవేళ డీలర్ అందుబాటులో లేకుంటే ఆయన స్థానంలో వేలిముద్ర వేసి రేషన్ పంపిణీ చేసుకునే వెసలుబాటు కల్పించారు. కానీ కొన్నిచోట్ల రేషన్ దుకాణాల బాధ్యతలను ఇన్‌చార్జిలకు అప్పగిస్తే.. వారు బినామీలకు అప్పగించారు. తహశీల్దార్ కార్యాలయాల సిబ్బందికి వేలిముద్రలు మార్చే అధికారం ఉంది. దీంతో ఎవరికి కావాలంటే వారికి వేలిముద్రలు వేసే అవకాశం కల్పిస్తున్నట్లు తెలుస్తోంది. బియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ. 140 చొప్పున డీలర్ల ఖాతాల్లో జమ చేస్తుంది. ఇలా కొందరు బినామీ డీలర్లుగా అవతారం ఎత్తడమేగాకుండా వారి బ్యాంకు ఖాతాలను పౌరసరఫరాల శాఖ వద్ద నమోదు చేయించుకున్నారు. దీంతో ప్రభుత్వం నుంచి వచ్చే కమీషన్ డబ్బులు నేరుగా బినామీల ఖాతాల్లోనే జమవుతున్నాయి. కాగా, అధికారులు తనిఖీలు చేస్తున్నారనే విషయం బయటకు పొక్కడంతో సదరు డీలర్లు జాగ్రత్త పడుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అధికారులు పక్కాగా సర్వే చేయాల్సిన అవసరముంది.

### ఒక్క తడి ఇవ్వకుంటే.. వేల ఎకరాలు ఎండినట్టే

# ప్రశ్నార్థకంగా యాసంగి సాగు



గరిడేపల్లి,:సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని చెరువుల్లో నీటి నిల్వలు రోజురోజుకూ పడిపోతున్నాయి. భూగర్భజలాలు తగ్గిపోతుండటంతో బోర్లు సైతం ఎండిపోతున్నాయి. చాలా చోట్ల బోర్లు ఎండిపోతుండగా మరికొన్నింట్లో నీరు తగ్గి గతంలో వచ్చిన నీటిలో సగమే వస్తున్నాయి. దాంతో యాసంగిలో నాట్లు వేసిన వరి పొలాలు ప్రశ్నార్థకంగా మారాయి. ఫిబ్రవరిలో ఒక్క తడి ఇవ్వకుంటే వేల ఎకరాలు ఎండిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం జలాశయాల్లో నీటి నిల్వలు లేవని, తాగునీటికే కటకటగా ఉందని మే వరకు ఎలా తాగునీరందించాలని తర్జనభర్జన పడుతున్నారు. పాలేరు రిజర్వాయర్‌లో 22.5 అడుగుల నీరు ఉండాలి. 16 అడుగులకు తగ్గితే వెంటనే సాగర్ నీరు విడుదల చేసి నింపాలి. దీనికి తోడు హైదరాబాద్, నల్గొండ పట్టణాలతో పాటు మిషన్ భగీరథకు నీరు సరఫరా చేయాల్సి ఉంది. యాసంగి పంటను కాపాడేందుకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎడమ కాల్వ పరిధిలోని రైతుల, సాగునీటి పరిస్థితులు తెలిసినందున ఆదుకుంటారనే రైతులు ఆశ పడుతున్నారు. వానాకాలం ఒక తడి ఇచ్చారని, ఇప్పుడు ఇద్దరు మంత్రులు ఇక్కడి వారే కావడంతో కచ్చితంగా ఒక్క తడి నీరు ఇస్తారని ఆయకట్టు రైతులు గట్టిగా నమ్ముతున్నారు. కుడి కాల్వకు 5 టీఎంసీలు విడుదల చేస్తున్నందున తమకు తాగునీటి (పాలేరుకు విడుదల చేసే సమయంలో) అవసరాలకు, చెరువులను నింపడానికి నీరిస్తారని రైతులు, నాయకులు చెబుతున్నారు. నీరివ్వకుంటే సాగైన 1.5 లక్షల ఎకరాల్లో లక్ష ఎకరాలు ఎండిపోవడం, కొంత దెబ్బతిని దిగుబడి రాని పరిస్థితి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. వానాకాలం ఒక్క తడి నీరు విడుదల చేయడంతో వేల ఎకరాల్లో పంట ఎండిపోకుండా కాపాడగలిగారు. నీరు పుష్కలంగా అందిన పొలాల్లో దిగుబడులు ఆశించిన మేర వచ్చాయి. ధాన్యానికి గిట్టుబాటు ధర (క్వింటాలుకు గరిష్ఠంగా రూ.3,200) రావడంతో రైతులు యాసంగిలో వరి సాగుకు మొగ్గు చూపారు. అదనంగా బోర్లు వేసుకుని బావుల్లో పూడికలు తీయించుకుని సాగు చేపట్టారు. దీనికి తోడు యాసంగిలో డ్రమ్‌సీడర్, వెదజల్లడం, దుక్కిలో చల్లడం వాటికి దూరంగా ఉన్నారు. 90 శాతం మంది రైతులు నాట్లు వేసుకున్నారు. నాటు వేసిన పొలంలో నీరు తక్కువగా అవసరం ఉంటుంది. డ్రమ్‌సీడర్, వెదజల్లే పద్ధతిలో నీరు ఎక్కువ అవసరం. అందుకే వానాకాలంలో పొలాలకు నీరు సరిపోక ఎండిపోయే పరిస్థితి నెలకొంది. ఆ అనుభవం దృష్ట్యా రైతులు యాసంగిలో నాటు వేసేందుకే ఆసక్తి చూపారు. దాదాపు ఎడమ కాల్వ పరిధిలో 80 శాతం నాట్లు పూర్తయ్యాయి. సంక్రాంతి నాటికి నాట్లు పూర్తి చేసేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. ఆలస్యమైతే ఎండలకు దిగుబడి తగ్గడంతో పాటు నీరు సరిపోదని ముందుగానే నాట్లు పూర్తి చేస్తున్నారు. సాగర్, శ్రీశైలం జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గినట్లుగానే ఆయకట్టులోని చెరువుల్లోనూ నిల్వలు పడిపోయాయి. నెల రోజుల క్రితం 70-80 శాతం నీరున్న చెరువుల్లో 50 శాతానికి పడిపోయినట్లు జలవనరుల శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటి వరకు మంచు, చలి తీవ్రత ఉన్నందున నీరు తగ్గలేదని, సంక్రాంతి తర్వాత ఎండలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉందని, నెలాఖరుకు 40 శాతానికి పడిపోతాయని అంచనా. రాత్రి మంచు చలి ఉన్నా పగటి ఉష్ణోగ్రతలు పెరిగితే నీటి ఆవిరి ఎక్కువగా ఉంటుందని, మొక్కలకు నీరు అంతే అవసరమని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

# ఉపాధి పని దినాలు.. 23.45 లక్షలు



భూపాలపల్లి :గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి స్థానికంగా ఉపాధి కల్పించడం జాతీయ ఉపాధి హామీ పథకం ఉద్దేశం.. పల్లెల్లో ప్రజలకు పనులు కల్పించడం, కూలీలకు సకాలంలో వేతనాలు అందించడం, కూలీలతో పాటు రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేలా అమలు చేస్తున్నారు. శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల పెంపకం, మూగ జీవాలకు షెడ్ల నిర్మాణం తదితర పనులన్నీ ఈ పథకం ద్వారా అమలు చేస్తున్నారు. ఇంతటి ప్రాముఖ్యత గల పథకాన్ని ప్రణాళిక ప్రకారం నిర్వహించేందుకు ప్రజా భాగస్వామ్యంతో ప్రణాళిక తయారు చేస్తారు. ఈ మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 23.45 లక్షల పని దినాలను ఖరారు చేశారు. ఇందులో భాగంగా జాబ్‌కార్డున్న ప్రతి ఒక్కరూ వంద రోజుల పని పూర్తి చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. దీంతో ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం తగ్గుతుంది. పనుల ప్రణాళిక ప్రకారం వంద శాతం లక్ష్యం పూర్తి చేసేలా అధికారులు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. జిల్లాలోని 11 మండలాల్లో 1.09 లక్షల జాబ్‌కార్డులు ఉండగా 2.41 లక్షల మంది కూలీలు ఉపాధి హామీ పథకంలో నమోదు చేసుకున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి 22.75 లక్షల పని దినాల లక్ష్యం ఉండగా ఇప్పటి వరకు 77 శాతం అంటే 1.75 లక్షల పని దినాలు పూర్తి చేశారు. రాబోయే రెండు నెలల్లో వంద శాతం లక్ష్యం పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు. మరోవైపు ఉపాధి హామీ జాబ్ కార్డులు పెరిగే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు చెల్లిస్తామని తెలపడం.. అందుకు ఉపాధి హామీ జాబ్ కార్డు నంబర్‌ను అడుగుతుండటంతో జాబ్‌కార్డు పొందడానికి ఎక్కువ మంది ఆసక్తి చూపే అవకాశం ఉంది. జిల్లా వ్యాప్తంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి పనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం చేపట్టాల్సి ఉంది.

# నియమిత పదవులపై నేతల ఆశలు



మహబూబాబాద్: పదేళ్ల నిరీక్షణ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దశాబ్ద కాలంగా ప్రతిపక్ష నాయకులుగా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రధాన నాయకులు, ముఖ్య కార్యకర్తలు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉన్న నామినేటెడ్ పదవులపై ఆశలు పెంచుకున్నారు. వీటిని దక్కించుకునేందుకు వారి ముఖ్య నాయకుల ద్వారా ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇప్పటికే అధిష్ఠానం దృష్టికి తమ కోరికలను తీసుకెళ్లారు. రాష్ట్ర పదవులతోపాటు జిల్లాలో ఉన్న వివిధ స్థాయి నియమిత పదవులను ఆశిస్తూ పావులు కదుపుతున్నారు. కాగా రాష్ట్ర స్థాయిలోని కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్ల పదవులకు మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల నుంచి ఇద్దరు, ముగ్గురు పేర్లు వినిపిస్తున్నాయి. జిల్లా ఐదు నియోజకవర్గాల పరిధిలో 18 మండలాలతో విస్తరించి ఉంది. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలు పూర్తి మండలాలతో ఉన్నాయి. ములుగు, ఇల్లందు, పాలకుర్తి ఒక్కో నియోజకవర్గంలో రెండు మండలాలు ఉన్నాయి. దీంతో నామినేటెడ్ పదవుల ఆశావహులు ములుగు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క, పొరుగున ఉన్న ఖమ్మం జిల్లా పాలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చంద్‌రెడ్డితో పాటు సంబంధిత నియోజకవర్గాల ఎమ్మెల్యేలను నిత్యం కలుస్తూ తమకు అవకాశాలు కల్పించాలంటూ కోరుతున్నారు. నియమిత పదవుల విషయంలో ఎమ్మెల్యేలు డాక్టర్ తేజావతు రామచంద్రునాయక్, డాక్టర్ భూక్యా మురళీనాయక్, అనుమాండ్ల యశస్విని, కోరం కనకయ్య ఇతర ముఖ్య నాయకులతో కలిసి జిల్లా, మండల స్థాయి పదవులకు పార్టీ కోసం పని చేసిన వారిని నియమించాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా పార్టీలో చేరిన వారిని కాకుండా తొమ్మిదేళ్లుగా గత ప్రభుత్వంపై పోరాడుతూ పార్టీనీ నమ్ముకుని ఉన్నవారికే నియమిత పదవుల్లో అవకాశం కల్పిస్తే వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేస్తారనే సూచిస్తున్నారు. తెలంగాణాలో ప్రసిద్ధిగాంచిన కురవి వీరభద్రస్వామి ఆలయ ఛైర్మన్, ధర్మకర్తల పదవుల కోసం కురవి మండలం నుంచి నలుగురైదుగురు నాయకులు ఆశిస్తున్నారు. ఈసారి ధర్మకర్తల పదవుల్లో ఆలయానికి సమీపంలో ఉన్న మహబూబాబాద్ మండలానికి కూడా అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

# క్షయ నిర్ధారణ పరీక్షలు మరింత దూరం



మిర్యాలగూడ:లక్ష మంది జనాభాకు ప్రస్తుతం 184 మంది క్షయ వ్యాధి రోగులు ఉన్నారని. వారిని 44 తగ్గించాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు లక్ష్యం విధించారు. ఇది 2025 నాటికి సాధించాలనేది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. కానీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతీయ ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఉన్న 'క్షయ వ్యాధి (ట్రూ నాట్) ల్యాబొరేటరీలను మూసివేసి జిల్లా కేంద్రంలోని టీ-ల్యాబొరేటరీకి తరలించాలని నిర్ణయించడం.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల రోగుల పాలిట శాపంగా మారనుంది. మరోవైపు క్షయ వ్యాధి నివురుగప్పిన నిప్పులా వ్యాపిస్తుది. దీనికి ప్రధానంగా పెరిగిపోతున్న వాయు కాలుష్యం కారణమవుతోంది. ఒకరి నుంచి మరొకరికి గాలి ద్వారా వ్యాపిస్తుంది. ఇటీవలే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రాంతీయ ఆసుపత్రులు, కమ్యూనిటీ ఆసుపత్రుల్లో ఉన్న క్షయవ్యాధి నిర్ధారణ ల్యాబొరేటరీ పరికరాలను టీ-ల్యాబ్ (తెలంగాణ డయాగ్నోస్టిక్ కేంద్రాలు)లకు తరలించారు. దీంతో స్థానికంగా ఆసుపత్రుల్లో పరీక్షలు చేసే పరిస్థితి లేకుండా పోయింది. ఇంకా మిగిలి ఉన్న సామగ్రిని సైతం పూర్తిగా తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. క్షయ వ్యాధిని సకాలంలో గుర్తించి.. ప్రభుత్వం ఆరునెలల పాటు ఉచితంగా మందులు అందిస్తే ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చు. ఏళ్ల తరబడి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రాంతీయ, కమ్యూనిటీ ఆసుపత్రుల్లో జరుగుతున్నాయి. దీంతో గ్రామాల్లో అనుమానితులకు ఇక్కడ తీసుకువచ్చి తెమడ, కళ్లె పరీక్షలు నిర్వహించి వ్యాధిని నిర్ధారిస్తున్నారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తులను వారి పరిధిలోని ఆరోగ్య కార్యకర్త, హెల్త్ అసిస్టెంట్‌ల పర్యవేక్షణలో ఉంచి.. నెలవారీగా మందులు పూర్తి ఉచితంగా అందిస్తూ వారికి నయం అయ్యేలా చూస్తున్నారు. ఆరునెలల తరువాత మరోసారి పరీక్షలు నిర్వహించి వ్యాధి పూర్తిగా నయం అయినట్లు నిర్ధారించిన తరువాత వారికి మందులు నిలిపివేస్తారు. ప్రస్తుతం ల్యాబొరేటరీలు మూసివేయడంతో.. తెమడ సేకరించి జిల్లా కేంద్రానికి పంపాల్సి ఉంటుంది.

# లాభసాటి పంటలపై రైతుల మొగ్గు



మంచిర్యాల: మారుమూల పల్లెల్లో రైతులు లాభసాటి పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. కార్పొరేట్ కంపెనీలతో టయపై మేల్, ఫిమేల్ వరి సాగు చేస్తున్నారు. మంచిర్యాల జిల్లాలో రెండు వేల ఎకరాలకు పైగా ఈ వరి సాగు చేస్తున్నారు. ఆడ, మగ వరి సాగు చేస్తే అధిక లాభం వస్తుందని రైతులు అంటున్నారు. క్వింటాల్ ఆడ రకం ధాన్యం రూ.9500, మగ ధాన్యం రకానికి క్వింటాల్‌కు రూ. 1500 వరకు చెల్లిస్తున్నారు. జిల్లాలోని నెన్నెల, బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, వేమనపల్లి, తాండూర్, జైపూర్ , భీమారం మండలాల్లో ప్రతి ఏటా రెండు వేల ఎకరాలకు పైగా మేల్, ఫీమేల్ వరి సాగు చేస్తున్నారు. నీరు, 24 గంటల కరెంటు సౌకర్యం ఉన్న రైతులు విత్తన వరి సాగుకు ముందుకు వస్తున్నారు. దీనికోసం రైతులు కంపెనీలతో ముందస్తు అగ్రిమెంట్ చేసుకుంటున్నారు. విత్తనం వేసినప్పటినుంచి కోత కోసే వరకు కంపెనీల సూచనలు పాటించాల్సి ఉంటుంది. ఏ మాత్రం పొరపాటు జరిగినా రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. కాగా సీడ్ కంపెనీలే రైతులకు ఎరువులు, విత్తనాలు అందిస్తాయి. సాధారణ వరి సాగుకన్నా ఈ మేల్, ఫిమేల్ వరి సాగు ఎంతో లాభమని రైతులు పేర్కొంటున్నారు. ఎకరం సాధారణ వరి సాగు చేస్తే 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. దొడ్డు రకానికి క్వింటాల్‌కు రూ.2100 ,సన్నరకాలకు రూ.2800 వరకు ధర ఉంది. ఫిమేల్ రకం ఎకరాకు 20 క్వింటాళ్లు, మేల్ రకం 5నుంచి 6 క్వింటాళ్లు వస్తుంది. ఫిమేల్ రకానికి రూ.లక్షా 70 వేల వరకు మేల్ రకానికి 8 వేల వరకు ఆదాయం వస్తుంది. పెద్ద మొత్తంలో ఆదాయం రావడంతో రైతులు ముందుకొస్తున్నారు. సాధారణ వరికన్నా ఈ సాగు కొంత కష్టమే అయినప్పటికీ ఆదాయం అధికంగా రావడంతో రైతులు ముందుకు వస్తున్నారు. సాగు విధానం పూర్తిగా కంపెనీల చేతుల్లో ఉండడంతో వారు చెప్పినట్లే సాగు చేయాల్సి వస్తుంది.ంపెనీల ఫీల్డ్ సిబ్బంది సూచనల ప్రకారం నడుచుకోవాలి. విత్తనం వేయడం, నైపుణ్యం గల కూలీలతో ఆడ, మగ వరి నాట్లు వేర్వేరుగా వేయాల్సి ఉంటుంది. కొలతల ప్రకారం నాటు వేసి, పూతకు వచ్చిన తర్వాత పరపరాగ సంపర్కం చేయాలి. తాడుతో పూతను అటు ఇటు పలు సార్లు కలియ తిప్పాలి. కోతకు వచ్చిన తర్వాత మేల్ రకాన్ని ముందుగా కోసి ప్రత్యేకంగా కుప్పలు వేయాలి. ఆ తర్వాతనే ఆడ రకాన్ని ప్రత్యేకంగా నూర్పిడి చేసి భద్రపర్చాలి.

# ఆగని రేషన్ బియ్యం దందా



కుమ్రం భీం ఆసిఫాబాద్, : జిల్లాలో రేషన్ బియ్యం దందా ఆగడం లేదు. కొందరు వ్యాపారులు అధికారుల కళ్లుగప్పి వివిధ మార్గాల్లో మహారాష్ట్రకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు డీలర్లు రేషన్ బియ్యం కోసం వచ్చిన వారి వద్దే తిరిగి కొని.. వ్యాపారం చేస్తుండగా, మరికొందరు లబ్ధిదారులకు ఇవ్వకుండానే ఇతర ప్రాంతాలకు తరలిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఈ నెల 11న వాంకిడి రేషన్ డీలర్ లబ్ధిదారులకు ఇవ్వకుండానే 39 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలించినట్లు అధికారుల తనిఖీల్లో వెలుగు చూసింది. ఇటీవల అధికారులు స్వాధీనం చేసుకున్న బియ్యం 3,373 క్వింటాళ్లు ఉన్నాయంటే అక్రమ బియ్యం దందా ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణలో పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని మహారాష్ట్రకు తరలించి అక్కడ అధిక ధరలకు విక్రయిస్తుంటారు. ఆసిఫాబాద్, రెబ్బెన, బూరుగూడ, వాంకిడి, కాగజ్‌నగర్, ప్రాంతాల్లో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి చిన్న చిన్న వాహనాల్లో వెంట్రావ్‌పేట్‌కు తరలించి అక్కడి నుంచి మహారాష్ట్రకు తీసుకెళ్తుంటారు.

## 'హనుమాన్' సినిమాపై ప్రశంసల వర్షం కురిపించిన రాఘవేంద్రరావు




ప్రస్తుతం ఇండియాలో ఎక్కడ చూసినా హనుమాన్ పేరే వినిపిస్తుంది. సూపర్ హీరో కాన్సెప్ట్ తో దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన ఈ సినిమాకు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. తేజ సజ్జ హీరోగా వచ్చిన ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. దీంతో హనుమాన్ సినిమా దర్శకుడు ప్రశాంత్ వర్మపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం చూసిన టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు కే రాఘవేంద్రరావు సినిమాతో పాటు దర్శకుడు ప్రశాంత్, హీరో తేజ సజ్జాలపై ప్రశంసల వర్షం కురిపించాడు. ”సంక్రాంతి వేళ వచ్చిన హనుమాన్ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ అయినందుకు చాలా సంతోషం గా ఉంది. ఈ చిత్రంలో హీరో తేజ సజ్జా నటన, ప్రశాంత్ వర్మ దర్శకత్వం, విజువల్‌గా చిత్రాన్ని తెరకెక్కించిన విధానం అద్భుతంగా ఉన్నాయి. చిత్ర బృందానికి శుభాకాంక్షలు. అందరికి భోగి మరియు సంక్రాంతి శుభాకాంక్షలు అంటూ” కే రాఘవేంద్ర రావు ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## ఫిబ్రవరిలో 'ఊరు పేరు భైరవకోన'



సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్న చిత్రం 'ఊరు పేరు భైరవకోన'. వీఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేశ్ దండా నిర్మిస్తుండగా, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ఇటీవల మేకర్స్ ప్రకటించారు. సందీప్ కిషన్ మంత్రదండం పట్టుకొని కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ ఆకట్టుకునేలా ఉంది. భైరవకోనలో చోటుచేసుకునే అనూహ్య సంఘటనలు, వాటివెనకున్న రహస్యాలు ఆద్యంతం ఉత్కంఠను పంచుతాయని చిత్ర బృందం పేర్కొంది. వర్ష బొల్లమ్మ, కావ్యా థాపర్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రాజ్ తోట, సంగీతం: శేఖర్ చంద్ర, మాటలు: భాను భోగవరపు, నందు సవిరిగాన, నిర్మాత: రాజేశ్ దండా, కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: వీఐ ఆనంద్.

## స్టంట్ మాస్టర్స్ దర్శకత్వంలో..



అగ్ర నటుడు కమల్‌హాసన్ వరుసగా సినిమాలను అంగీకరిస్తున్నారు. ప్రస్తుతం ఆయన 'ఇండియన్-2' చిత్రంతో పాటు మణిరత్నం దర్శకత్వంలో 'థగ్‌లైఫ్'లో నటిస్తున్నారు. హెచ్.వినోద్ డైరెక్షన్‌లో ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్ త్వరలో పట్టాలెక్కనుంది. ప్రభాస్ 'కల్కి' చిత్రంలో కమల్‌హాసన్ ప్రతినాయకుడి పాత్రను పోషిస్తున్నారు. ఇలా భారీ ప్రాజెక్ట్స్ ఆయన చేతిలో ఉన్నాయి. తాజాగా ఆయన ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్స్ అన్బు-అరివును దర్శకులుగా పరిచయం చేస్తూ ఓ సినిమా చేయబోతున్నారు. 'కేహెచ్ 237' వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ కమల్‌హాసన్ తన ఎక్స్ (ట్విట్టర్)లో ఓ వీడియోను విడు దల చేశారు. అన్బరివు ప్రస్తుతం దేశంలో అగ్రశ్రేణి స్టంట్ మాస్టర్స్‌గా కొనసాగుతున్నారు. 'కేజీఎఫ్' సిరీస్‌తో పాటు ఇటీవల విడుదలైన 'సలార్'కు వాళ్లే యాక్షన్ డైరెక్షన్ చేశారు. కమల్‌హాసన్ 'విక్రమ్' చిత్రాన్ని అన్బు-అరివు స్టంట్స్ మాస్టర్స్‌గా పనిచేశారు. ఆ సినిమా యాక్షన్ సీక్వెన్స్‌కు మంచి పేరొచ్చింది. ఆ సినిమా సమయంలో వారిద్దరి ప్రతిభకు మెచ్చిన కమల్‌హాసన్ దర్శకులుగా అవకాశమిచ్చారని చెబుతున్నారు.

# జై హనుమాన్ కన్నా ముందే మరో సూపర్ హీరో సినిమా. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్

హనుమాన్ ప్రమోషన్స్ లో హీరో తేజ సజ్జ మాట్లాడుతూ “ఇండియాలోనే ఇద్దరు ప్రశాంత్ ల పేర్లు వినిపిస్తాయి ఒకటి ప్రశాంత్ నీల్, రెండోది ప్రశాంత్ వర్మ” అన్నాడు. ఈ మాట ఏ సమయంలో అన్నాడో తెలియదు కానీ తేజ సజ్జ నమ్మకాన్ని నిజం చేస్తూ హనుమాన్ మూవీ తర్వాత ఇండియా మొత్తం ప్రశాంత్ వర్మ పేరు రీసౌండ్ వచ్చినట్లు వినిపిస్తోంది. లో బడ్జట్ లో స్టన్నింగ్ విజువల్స్ ఇచ్చి మన సూపర్ హీరో హనుమాన్ ని ప్రపంచానికి పరిచయం చేసాడు ప్రశాంత్ వర్మ. హాలీవుడ్ మీడియా కూడా హనుమాన్ గురించి మాట్లాడుతుంది అంటే ప్రశాంత్ వర్మ ఎలాంటి అఛీవ్మెంట్ సాధించాడో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. కెరీర్ స్టార్టింగ్ నుంచి క్రియేటివ్ సినిమాలనే చేస్తూ వచ్చిన ప్రశాంత్ వర్మ హనుమాన్ సినిమా ఎండ్ లో “జై హనుమాన్” మూవీకి లీడ్ ఇచ్చి వదిలేసాడు. ఈ సినిమా 2025 సంక్రాంతికి రిలీజ్ అవుతుందని కూడా చెప్పేసిన ప్రశాంత్ వర్మఇప్పుడు జై హనుమాన్ కన్నా ముందు ఇంకో సినిమాని రెడీ చేసే పనిలో ఉన్నాడు. హనుమాన్ మూవీ ఎప్పుడో షూటింగ్ కంప్లీట్ చేసుకుంది, రిలీజ్ కి మాత్రమే డిలే అయ్యింది. ఈ గ్యాప్ లో ప్రశాంత్ వర్మ ఇంకో సినిమా షూటింగ్ కంప్లీట్ చేసాడని సమాచారం. అయితే ఇది కూడా సూపర్ హీరో సినిమానే అనే మాట వినిపిస్తోంది. ఈ విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది ఎందుకంటే ప్రశాంత్ వర్మ



ఇప్పటికే “అధిర” అనే సూపర్ హీరో సినిమాని అనౌన్స్ చేసాడు. ఈ మూవీ షూటింగ్ నే ప్రశాంత్ వర్మ కంప్లీట్ చేశాడా లేక వేరే కొత్త ప్రాజెక్ట్ ని ఏమైనా తక్కువ బడ్జట్ లో కంప్లీట్ చేశాడా అనేది తెలియాల్సి ఉంది. ఇండస్ట్రీలో వినిపిస్తున్న సమాచారం మేరకు ప్రశాంత్ వర్మ 'అధిర' సినిమాతోనే ఆడియన్స్ ముందుకి రానున్నాడు. మరి ఈసారి ప్రశాంత్ వర్మ ఎలాంటి మ్యాజిక్ ని క్రియేట్ చేస్తాడు అనేది చూడాలి.

# నేరుగా ఓటీటీలోకి కీర్తి సురేశ్ థ్రిల్లర్ సినిమా



స్టార్ హీరో హీరోయిన్లు ఉన్న సినిమాను నిర్మాతలు థియేట్రికల్ రిలీజ్ చేయడానికే ఇష్టపడతారు. కరోనా టైంలో ఓటీటీ రాజ్యమేలింది. కానీ ఇప్పుడు తగ్గుముఖం పట్టింది. జనం హ్యాపీగా హాళ్లకు వెళ్లి సినిమా చూస్తూ వినోదం పొందుతున్నారు. అయితే కొందరు మేకర్స్ ఈ రూట్లో రిస్క్ చేయడం ఇష్టంలేకనో, మంచి ఆఫర్స్ కారణంగానో డిజిటల్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పుడు ఇదే బాటను కీర్తి సురేశ్ పోలీస్ ఆఫీసర్‌గా నటించిన 'సైరెన్' ఎంచుకుంది. చాలా రోజుల క్రితమే షూటింగ్ పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధంగా ఉందీ చిత్రం. 'పొన్నియన్ సెల్వన్'తో ప్రేక్షకులకు దగ్గరైన జయం రవి ద్విపాత్రాభినయం చేశారు. అనుపమా పరమేశ్వరన్ మరో హీరోయిన్‌గా చేసింది. ఆంటోనీ భాగ్యరాజ్ దర్శకత్వం వహించారు. సముద్రఖని, యోగిబాబు తదితరులు కీలక పాత్రలు పోషించారు. ట్రైలర్ విడుదలతో ఈ చిత్రానికి క్రేజ్ బాగానే వచ్చింది. తెలుగు వెర్షన్ కూడా డబ్బింగ్ అవుతోంది. ఇంత క్యాస్టింగ్ పెట్టుకొని ఈ చిత్రాన్ని నేరుగా ఓటీటీలో విడుదల చేసేందుకు నిర్మాతలు ఏర్పాట్లు చేస్తున్నారన్న విషయం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ చిత్రం జనవరి 26న జీ5 వేదికగా స్ట్రీమింగ్ కావొచ్చని తమిళనాట చెప్పుకొంటున్నారు. ఈ సినిమాలో కీర్తి సురేష్ పాత్ర భిన్న కోణాల్లో సాగుతుందని, పోలీస్ పాత్రలో ఆమె చేసే యాక్షన్ హంగామా మెప్పిస్తుందంటున్నారు. ప్రస్తుతం కీర్తి సురేష్ తమిళంలో వరుస సినిమాల్లో నటిస్తున్నది. గత ఏడాది 'దసరా', 'భోళా శంకర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్స్ తర్వాత కూడా తెలుగులో ఇప్పటివరకు ఏ సినిమాను అంగీకరించలేదు. ఇదిలావుండగా.. ఈ అమ్మడు బాలీవుడ్ అరంగేట్ర చిత్రం ఆదివారం ప్రారంభమైంది. వరుణ్‌ధావన్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతున్నది.

# మధ్యంతర బడ్జెట్‌లో పదిశాతం పెరగనున్న వ్యయం

2024 : 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న మధ్యంతర బడ్జెట్‌లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే వ్యయంలో పదిశాతం పెరుగుదల ఉంటుందని భావిస్తున్నారు. ఆర్థిక వృద్ధి నిలకడగా పెరగడంతో పాటు ఆర్థిక స్థిరీకరణ చర్యలకు కట్టుబడి ఉండేలా కేంద్ర ప్రభుత్వం ఆచితూచి బడ్జెట్ గణాంకాలకు తుదిరూపు ఇచ్చిందని చెబుతున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 7.3 శాతం వృద్ధి రేటును అంచనా వేస్తున్న క్రమంలో ఆర్థిక స్థిరీకరణ, నిలకడతో కూడిన వృద్ధిపై ప్రభుత్వం కసరత్తు సాగిస్తోంది. గత ఏడాది వ్యయం 14.1 శాతం పెరిగి బడ్జెట్ రూ. 45 లక్షల కోట్లకు పెరిగింది. ఈ ఆర్థిక క్రమశిక్షణను కొనసాగిస్తూ రానున్న బడ్జెట్‌లో వ్యయం కేవలం 10 శాతం పెరగనుంది. రానున్న ఆర్థిక సంవత్సరంలో నాణ్యమైన వ్యయానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుండటంతో మూలధన వ్యయంపై పెద్ద ఎత్తున నిధులు వెచ్చించేందుకు ప్రభుత్వం మొగ్గుచూపనుంది. 2026 ఆర్థిక సంవత్సరం నాటికి ద్రవ్యలోటును జీడీపీలో 4.5 శాతానికి తగ్గించాలని ప్రభుత్వం



లక్ష్యంగా నిర్దేశించుకుంది. మూలధన వ్యయం ప్రధానంగా మౌలిక సదుపాయాలపై వ్యయాన్ని భారీగా పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండగా లోక్‌సభ ఎన్నికల అనంతరం జూన్‌లో పూర్తిస్థాయి బడ్జెట్‌ను నూతన ప్రభుత్వం ప్రవేశపెడుతుంది.

## హ్యుందాయ్ క్రెటా ఫేస్‌లిఫ్ట్..

# రూ.11 లక్షల నుంచి ప్రారంభం


ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ హ్యుందాయ్ తన మిడ్ సైజ్ ఎస్‌యూవీ క్రెటా ఫేస్‌లిఫ్ట్‌ను లాంచ్ చేసింది. దీని ధర రూ.10.99 లక్షల (ఎక్స్‌షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. టాప్ ఎండ్ వేరియంట్ ధర రూ. 19.99 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. ఈ ధరలు లిమిటెడ్ పీరియడ్ మాత్రమేనని కంపెనీ పేర్కొంది. మార్కెట్లో ఉన్న కియా సెల్టోస్, మారుతీ సుజుకీ గ్రాండ్ విటారా, టయోటా అర్బన్ క్రూయిజర్ హైర్డర్, హెూండా ఎలివేట్, స్కోడా కుషక్, ఫోక్స్‌వ్యాగన్ టైగన్ వంటి కార్లకు గట్టి పోటీ ఇవ్వనుంది. 2015లో తొలుత లాంచ్ అయిన క్రెటా.. తొమ్మిదేళ్లలో 9.80 లక్షల యూనిట్లు అమ్ముడైంది. మిడ్ సైజ్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పోటీని తట్టుకుని మరీ టాప్ సెల్లర్‌గా నిలుస్తోంది. కొత్త హ్యుందాయ్ క్రెటా 1.5 లీటర్ పెట్రోల్ ఇంజిన్, 1.5 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్, 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ ఆప్షన్లతో, ఏడు వేరియంట్లలో వస్తోంది. కొత్త క్రెటాలో ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్‌లో పలు మార్పులు చేశారు. గ్రిల్, ఎల్ఈడీ హెడ్‌లైట్స్, ఎల్ఈడీ డీఆర్ హెడ్‌ల్యాంప్స్‌లో కొన్ని మార్పులు చేశారు. మొత్తం ఆరు రంగుల్లో లభిస్తుంది. కొత్తగా రోబస్ట్ ఎమరాల్డ్ పెరల్ కలర్ ఆప్షన్‌ను తీసుకొచ్చారు. 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్ ఇచ్చారు. ఇందులో ఆటోమేటిక్ టెంపరేచర్ కంట్రోల్ ఉంది. వాయిస్ ఎనేబుల్డ్ పనోరమిక్ సన్‌రూఫ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్స్, సరౌండ్ వ్యూ మానిటర్ ఉన్నాయి. కొత్త క్రెటాలో చెప్పుకోదగ్గది స్మార్ట్‌సెన్స్ లెవల్2అడాస్. ఇందులో కొలిజన్ వార్నింగ్, బ్లైండ్‌స్పాట్ వ్యూ మానిటర్, లేన్ కీపింగ్ అసిస్టెంట్ వంటి ఫీచర్లు లభిస్తాయి. భద్రతా పరంగా చూస్తే.. 6 ఎయిర్‌బ్యాగులు, అన్ని సీట్లకూ 3 పాయింట్ సీటుబెల్టులు, నాలుగు వీల్స్‌కు డిస్క్‌బ్రేకులు, హిల్ అసిస్టెంట్, ఎమర్జెన్సీ స్టాప్ సిగ్నల్, టైర్ ప్రెజర్ మానిటరింగ్ వంటి ఫీచర్లు ఉన్నాయి. స్టార్ట్/స్టాప్,మొత్తం ఆరు రంగుల్లో లభిస్తుంది.

కొత్తగా రోబస్ట్ ఎమరాల్డ్ పెరల్ కలర్ ఆప్షన్‌ను తీసుకొచ్చారు. 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్ ఇచ్చారు. ఇందులో ఆటోమేటిక్





టెంపరేచర్ కంట్రోల్ ఉంది. వాయిస్ ఎనేబుల్డ్ పనోరమిక్ సన్‌రూఫ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్స్, సరౌండ్ వ్యూ మానిటర్ ఉన్నాయి. మొత్తం ఆరు రంగుల్లో లభిస్తుంది. కొత్తగా రోబస్ట్ ఎమరాల్డ్ పెరల్ కలర్ ఆప్షన్‌ను తీసుకొచ్చారు. 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్ ఇచ్చారు. ఇందులో ఆటోమేటిక్ టెంపరేచర్ కంట్రోల్ ఉంది. వాయిస్ ఎనేబుల్డ్ పనోరమిక్ సన్‌రూఫ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్స్, సరౌండ్ వ్యూ మానిటర్ ఉన్నాయి. కొత్త క్రెటాలో చెప్పుకోదగ్గది స్మార్ట్‌సెన్స్ లెవల్ 2 అడాస్. ఇందులో కొలిజన్ వార్నింగ్, బ్లైండ్‌స్పాట్ వ్యూ మానిటర్, లేన్ కీపింగ్ అసిస్టెంట్ కొత్త క్రెటాలో చెప్పుకోదగ్గది స్మార్ట్‌సెన్స్ లెవల్ 2 అడాస్. ఇందులో కొలిజన్ వార్నింగ్, బ్లైండ్‌స్పాట్ వ్యూ మానిటర్, లేన్ కీపింగ్ అసిస్టెంట్ డోర్ లాక్/ అన్‌లాక్, వెహికిల్ స్టేటస్ ఇన్ఫర్మేషన్, వెహికల్ అలర్ట్స్ వంటి మొత్తం 70 కనెక్టెడ్ ఫీచర్లను హ్యుందాయ్ అందిస్తోంది. ఇన్‌బిల్ట్‌గా జియో సావన్ ప్రో మ్యూజిక్ స్ట్రీమింగ్ యాప్ (ఏడాది సబ్‌స్క్రిప్షన్) ఉంటుంది.

## హాలీవుడ్‌లో తెలుగమ్మాయి జోరు



చాలా కొద్దిమంది ఇండస్ట్రీకి వచ్చిన కొద్దిరోజుల్లోనే మంచి గుర్తింపును సంపాదించుకుంటారు. ఈ మధ్య చైల్డ్ ఆర్టిస్టులు కూడా ఎక్స్‌ట్రార్డినరీ ఫర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకుంటున్నారు. మహేశ్‌బాబు హీరోగా చేసిన 'బ్రహ్మోత్సవం' సినిమాలో నటించిన ఓ తెలుగమ్మాయి ఇప్పుడు హాలీవుడ్‌లో అదరగొడుతోంది. ఆ టీనేజ్ బ్యూటీ ఎవరో కాదు.. అవంతిక వందనపు. ప్రస్తుతం ఈమె వయసు 18. తెలుగు నేపథ్యం ఉన్న అవంతిక 'మీన్ గర్ల్స్ 2024' అనే హాలీవుడ్ చిత్రంలో నటించింది. ఆ వీడియోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'మీన్ గర్ల్స్'లో కరేన్ శెట్టి పాత్ర పోషించిన అవంతిక నటనకు ప్రేక్షకుల ప్రశంసలు దక్కుతున్నాయి. విమర్శకులు సైతం పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. తెలుగు కుటుంబానికి చెందిన అవంతిక వందనపు 2005లో కాలిఫోర్నియాలో జన్మించింది. అక్కడే చదువుతూ యాక్టింగ్‌లోనూ ట్రైనింగ్ తీసుకుంది. టాలీవుడ్‌లో 2016లో మహేశ్‌బాబు కథానాయకుడిగా చేసిన 'బ్రహ్మోత్సవం'లో నటించింది. 'మనమంతా', 'ప్రేమమ్', 'రారండోయ్ వేడుక చూద్దాం', 'బాలకృష్ణుడు', 'ఆక్సిజన్', 'అజ్ఞాతవాసి' సినిమాల్లోనూ చేసింది. తర్వాత హాలీవుడ్‌కు వెళ్లిపోయింది. 'మీరా-రాయల్ ఫ్యూచర్ ప్రెసిడెంట్' అనే అమెరికన్ చిత్రంతో హాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. 'డైరీ ఆఫ్ ఫ్యూచర్ ప్రెసిడెంట్', 'స్పిన్', 'సీనియర్ ఇయర్' చిత్రాల్లో నటించిన ఈ అమ్మడికి 'మీన్ గర్ల్స్'తో మంచి గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం 'హెూరోస్కోప్' అనే హాలీవుడ్ హారర్ చిత్రంలో నటిస్తున్న ఈమె చేతిలో మరో సినిమా కూడా ఉంది. అవంతిక ప్రొఫెషనల్ కూచిపూడి డ్యాన్సర్ కూడా. పలు వేదికలపై డాన్స్ ఫర్ఫార్మెన్స్‌కు గాను అవార్డులు వచ్చాయి. ఈమె చిన్నప్పటి ఫొటోలు, ఇప్పటి ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు నెటిజన్లు. మొత్తమ్మీద 'మీన్ గర్ల్స్'తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిపోయింది అవంతిక.

## కార్ల ధరలకు రెక్కలు : వాహన ధరలు పెంచిన మారుతి సుజుకి



కొత్త ఏడాది కార్ల ధరలకు రెక్కలొస్తున్నాయి. ముడిపదార్థాల ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల పేరిట ఆటోమొబైల్ కంపెనీలు కొనుగోలుదారులపై భారం మోపుతున్నాయి. ఇక ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ మారుతి సుజుకి తన వాహనాల ధరలను పెంచింది. ద్రవ్యోల్బణం, ముడిపదార్థాల ధరలు ఎగబాకడంతో వాహన మోడల్స్ అన్నింటి ధరలను సగటున 0.45 శాతం పెంచింది. వాహనాల పెంపు తక్షణం అమల్లోకి వస్తుందని స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం అందించింది. వాహనాల ధరల పెంపు నిర్ణయంతో స్టాక్ మార్కెట్‌లో మారుతి సుజుకి షేర్లు ప్రారంభ సెషన్‌లో దాదాపు 1.5 శాతం లాభపడ్డాయి.ఇక మరో దేశీ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ సైతం ముడిపదార్థాల ధరల పెరుగుదలతో తమ వాహనాల ధరలను ఈఏడాది జనవరిలో పెంచాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, హెూండా కార్స్ ఇండియా, లగ్జరీ కార్ల తయారీ కంపెనీ ఆడి సైతం ఈ నెలలో తమ కార్ల ధరలను పెంచుతున్నట్టు ప్రకటించాయి.

## ఈ బ్యాగ్ ధర రూ.2.80 లక్షలట!

కొన్ని లగ్జరీ కంపెనీలు వినూత్న ఆలోచనలతో కొత్త ఉత్పత్తులను ఎక్కువ ధరతో మార్కెట్‌లోకి విడుదల చేస్తుంటాయి. ఆ మధ్య మంకీ క్యాప్ ధరను ఓ కంపెనీ రూ.32 వేలుగా నిర్ణయించగా.. ఫ్లిప్-ఫ్లాప్‌ల (చెప్పులు) ధరను ఇంకో కంపెనీ రూ.9 వేలుగా పేర్కొంది. ఇలా మార్కెట్‌లోకి వచ్చిన ఆయా ఉత్పత్తులు వైరల్‌గా మారాయి. తాజాగా లగ్జరీ ఫ్యాషన్ కంపెనీ లూయిస్ విట్టన్ తీసుకొచ్చిన ఓ శాండ్‌విచ్ బ్యాగ్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీని ధరను ఆ కంపెనీ ఏకంగా రూ.2.80 లక్షలుగా నిర్ణయించింది. షాపింగ్ బ్యాగ్ లాగే ఈ శాండ్‌విచ్ బ్యాగ్ ఉంటుంది. కలర్ కూడా దాదాపు అదే. బ్యాగుపై లూయిస్ విట్టన్, మైసన్ ఫాండీ ఎన్ 1854 అని రాసి ఉంటుంది. లోపల జిప్డ్ పాకెట్, డబుల్ ఫ్లాట్ పాకెట్ ఉంది. మెన్స్ క్రియేటివ్ డైరెక్టర్ ఫారెల్ విలియమ్స్ దీన్ని రూపొందించారు అని బ్రాండ్ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది.




Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**